


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 07-03-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 155 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పేదల ఇళ్ల నిర్మాణాలపై

# సీఎం సమీక్ష

- ఉగాది నాటికి 26.6 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం
- 2024 నాటికి 30 లక్షల ఇళ్ల అందజేతకు బృహత్ ప్రణాళిక
- ఇప్పటికి 14,097 వైఎస్సార్ జగనన్న కాలనీలు సిద్ధం
- ప్రభుత్వ గృహ నిర్మాణ రంగంలో కొత్త చరిత్రకు పునాది
- సీఎం జగన్ మోహన్ రెడ్డి

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం గృహ నిర్మాణ శాఖ అధికారులతో క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. పేదల ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పుడిస్తున్న ఇళ్లపట్టాలు, నిర్మించాల్సిన ఇళ్లపై పూర్తిస్థాయిలో సమీక్షించారు. ఇళ్ల నిర్మాణం విషయంలో ప్రతిఏటా నిర్మించాల్సిన లక్ష్యాలపైనా చర్చించారు. పట్టణ, నగరాభివృద్ధి సంస్థలు, గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, వాటినుంచి ఇప్పటివరకూ మంజూరైన ఇళ్ల వివరాలను సీఎం వైఎస్ జగన్ అడిగి తెలుసుకున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల అమల్లో భాగంగా ఇంకా ఎన్ని ఇళ్లు రాష్ట్రానికి మంజూరు అవడానికి ఆస్కారం ఉందన్న అంశాలపై అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేందుకు ఆస్కారం ఉన్న నిధులు, అదిపోనూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏ మేరకు నిధులు అవసరమన్న దానిపై చర్చించారు. మొత్తం మీద ఈ



ఉగాది నాటికి 26.6 లక్షల ఇళ్లపట్టాలు ఇవ్వనున్నామని, వచ్చే నాలుగేళ్లలో 30 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించబోతున్నామని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ రంగనాథరాజు, ఇతర అధికారులు తరువాయి 2లో..

## మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత

### డీజీపీ గౌతం సవాంగ్




విజయవాడ: మహిళల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఏపీ డీజీపీ గౌతం సవాంగ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆరు జిల్లాల్లో 'దిశ' పోలీస్ స్టేషన్లు ప్రారంభించామని.. మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా మరో 12 దిశ పోలీస్‌స్టేషన్లను ప్రారంభిస్తున్నామని ఆయన వెల్లడించారు. దిశ-2019 చారిత్రాత్మక బిల్లును ఏపీ శాసనసభ ఆమోదించిందని.. రాష్ట్రపతి ఆమోదం రావాల్సి తరువాయి 2లో..

## ఆర్థికమంత్రి భరోసా

- యస్ బ్యాంకు షేరు రికవరీ
- ఖాతాదారులకు భరోసా
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్




న్యూఢిల్లీ: యస్ బ్యాంకు సంక్షోభంపై ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పూర్తి స్థాయిలో భరోసా ఇచ్చారు. ఆర్‌బీఐ ఆంక్షలు, డిపాజిట్ దారుల ఆందోళన నేపథ్యంలో శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆర్థికమంత్రి డిపాజిట్ దారుల సొమ్ముఎక్కడికీ పోదనీ, పూర్తి భద్రంగా వుంటుందని హామీ ఇచ్చారు. ప్రతి డిపాజిటర్ డబ్బు సురక్షితంగా ఉందనీ, ఈ విషయంలో రిజర్వ్ తరువాయి 2లో..

## ఏపీలో పలువురు ఐపీఎస్ అధికారుల బదిలీ, పదోన్నతులు




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐపీఎస్ అధికారులు పదోన్నతి పొందగా మరి కొందరు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. పదోన్నతులు, బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్వర్వుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో అదనపు డీజీగా ఆర్ కే మీనా.. ఎస్‌ఐబీ చీఫ్‌గా శ్రీకాంత్.. మెరైన్ పోలీస్ చీఫ్‌గా ఎ.ఎస్.ఖాన్.. ప్రొవిజనల్ లాజిస్టిక్ ఐజీగా నాగేంద్రకుమార్.. ఇంటెలిజెన్స్ ఐజీగా రఘురామిరెడ్డి.. ఏసీబీ ఐజీగా అశోక్‌కుమార్.. గుంటూరు రేంజ్ ఐజీగా జె. ప్రభాకర్‌రావు.. ఇంటెలిజెన్స్ డీఐజీగా విజయ్‌కుమార్.. ఏలూరు రేంజ్ డీఐజీగా కేవీ మోహన్ రావులతో పాటు మరికొందరు పదోన్నతి పొందారు.

పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఛైర్మన్‌గా హరీష్‌కుమార్ గుప్తా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా వినీత్ బ్రిజ్‌లాల్.. నర్సీపట్నం ఓఎస్డీగా సుమిత్ సునీల్.. ఎపీఎస్పీ కాకినాడ కమాండెంట్‌గా అమిత్ బర్దార్, కర్నూలు అదనపు ఎస్పీగా గౌతమిశాలి, ఎపీఎస్పీ మంగళగిరి కమాండెంట్‌గా బి. క్రిష్ణారావు బదిలీ అయ్యారు. వీరిలో వినీత్ బ్రిజ్‌లాల్‌కు ప్రొహిబిషన్, ఎక్సైజ్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా హామీల అమలు

- వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి
- 'స్థానికం' తర్వాత నామినేటెడ్ పోస్టుల భర్తీ
- సీఎం దేశంలో శక్తివంతమైన నాయకుడు
- ఏపీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



అనంతపురం : త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ అభ్యర్థుల విజయం కోసం పోలింగ్ బూత్ స్థాయిలో కార్యకర్తలు కష్టపడాలని అన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచితే కఠిన చర్యలు తీసుకునే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీచేశారని తెలిపారు. శుక్రవారం అనంతపురం జిల్లా పర్య టన సందర్భంగా అక్కడ నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత నామినేటెడ్ పోస్టుల భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారని అభినందించారు. 9 మాసాల్లో తరువాయి 2లో..

## ఏపీ రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

అమరావతి: రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి, రిటర్నింగ్ అధికారి నోటిఫికేషన్ విడుదల చేశారు. మార్చి 6 నుంచి మార్చి 13 వరకు నామినేషన్ దాఖలు చేయవచ్చు. అదే సమయంలో మార్చి 16న నామినేషన్ పత్రాలను పరిశీలిస్తారు. మార్చి 18లోగా నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. దీని తరువాత మార్చి 26న ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటింగ్ జరుగుతుంది. అయితే నామినేషన్లకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థుల తరువాయి 2లో..




## 'స్థానికం'లో కొత్త సంస్కరణలు

- బీసీలకు మేలు చేసేందుకే రిజర్వేషన్లు
- మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



అనంతపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్త సంస్కరణలు తేవడం గొప్ప విషయమని మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లకు డబ్బు, మద్యం పంచకుండా కఠిన చట్టాన్ని అమలు పరచడం అభినందనీయమన్నారు. ఎన్నికల్లో డబ్బు పంచుతూ పట్టుబడితే మూడేళ్ల జైలుతో పాటు, అభ్యర్థిపై అనర్హత వేటు పడుతుందన్నారు. బీసీలకు మేలు చేసేందుకే సీఎం జగన్ 58.95 శాతం రిజర్వేషన్లు తెచ్చారని వెల్లడించారు. అయితే బీసీ రిజర్వేషన్లను టీడీపీ నేతలు కోర్టుల ద్వారా అడ్డుకుంటున్నారని మంత్రి బొత్స ధ్వజమెత్తారు. తన మనుషులతో రిజర్వేషన్లు అడ్డుకొని చంద్రబాబు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో వైఎస్సార్ సీపీ గెలుపు చాలా కీలకం అని బొత్స పేర్కొన్నారు. అనంతపురం స్థానిక సమరంలో అన్ని స్థానాలు గెలచి, టీడీపీకి మరోసారి బుద్ధి చెప్పాలని మంత్రి బొత్స పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో వైఎస్సార్ సీపీ గెలుపు చాలా అవసరమన్న మంత్రి బొత్స... ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే పంచాయతీ, తరువాయి 2లో..

## విశాఖ జిల్లాలో తల్లి రొయ్యల పరిరక్షణ కేంద్రం

### రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

న్యూఢిల్లీ: విశాఖపట్నం జిల్లా నక్కపల్లి మండలంలోనిల బంగారమ్మపేటలో తల్లి రొయ్యల పరిరక్షణ (బ్రూడర్) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించినట్లు కేంద్ర మత్స్య శాఖల సహాయ మంత్రి ప్రతాప్ చంద్ర సారంగి తెలిపారు. రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ రాష్ట్రంలో వనామి రొయ్యల పెంపకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఎంపెడా సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్లు చెప్పారు. అలాగే రాజీవ్ గాంధీ సెంటర్ ఫర్ అక్వా కల్చర్ సహకారంతో అక్వాటిక్ క్వారంటైన్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేయాలని తలపెట్టినట్లు తెలిపారు. వనామీ రొయ్యల సాగులో తల్లి రొయ్యల పెంపకానిది కీలకపాత్ర. ఇందుకోసం తల్లి రొయ్యలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసి వస్తోంది. రోగరహితమైన వనామి రకం తల్లి రొయ్యల పెంపకానికి వినియోగించే జీవద్రవ్యాన్ని దిగుమతి చేసుకుని వాటిని ఇక్కడే వృద్ధి చేసుకునేందుకు వీలుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి వివరించారు. ఈ కేంద్రం నుంచి నిరాటంకంగా తక్కువ ధరకు తల్లి రొయ్యలను హేచరీలకు సరఫరా చేసే వీలు కలుగుతుంది. అక్వాటిక్ క్వారంటైన్ విభాగం ఏర్పాటు ద్వారా దిగుమతి చేసుకునే తరువాయి 2లో..

# ఇంటి పన్నులు తగ్గింపుపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీలో పెరిగిన ఇంటి పన్నులు తగ్గింపుపై నర్సీపట్నం ట్యాక్స్‌పేయర్స్ ప్రతినిధులు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, అసోసియేషన్ కార్యదర్శి కె.శివనారాయణరాజు, సంఘం సభ్యులు పెదబాబు, జోగునాయుఆడు, కనకరాజు, రమణయ్య, కృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

# రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.9 కోట్లు

నాతవరం: నర్సీపట్నం నియోజకవర్గంలో రెండో విడత సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ రూ.9 కోట్లు మంజూరు చేశారని పిఆర్ డిఇఇ వై.ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. డ్రైనేజీలు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నాతవరం మండలంలో 59 పనులకు రూ.3.35 కోట్లు, మాకవరపాలెం మండలంలో 22 పనులకు రూ.1.85 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. నర్సీపట్నం మండలంలో 22 పనులకు రూ.89లక్షలు, గొలుగొండ మండలానికి 41 పనులకు రూ.2.9 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. మొదటి విడత కింద మంజూరైన నిధులతో చేపట్టిన పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామన్నారు.

## గొలుగొండ ఈవోపిఆర్‌డిగా సీతయ్య



గొలుగొండ : గొలుగొండ ఈవోపిఆర్‌డి ఎల్.సీతయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ డేవిడ్‌రాజును కలిసి మండల పరిషత్ కార్యాలయంలో విధుల్లో చేరడం జరిగింది. గతంలో ఈయన ఈఒపిఆర్‌డిగా జికెవీధి మండలం పనిచేసేవారు. అక్కడ నుంచి గొలుగొండ రావడం జరిగింది.

పలువురు పంచాయతీ కార్యదర్శిలు ఆయను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్త బియ్యం కార్డులు పంపిణీ



కోటవురట్ల : ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన బియ్యం కార్డులు పంపిణీ కార్యక్రమం కోటవురట్ల మండలం కె.వెంకటాపురంలో జరిగింది. మండల బిసి సెల్ అధ్యక్షులు పైల నానిబాబు లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త కార్డుల ద్వారా ప్యాకెట్ల రూపంలో నాణ్యమైన సరుకులు ఇవ్వడం వలన అవినీతిని అరికట్టి, తూకంలో తేడాలు లేకుండా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఏప్రిల్ నుంచి వాలంటీర్ తమ 50 ఇళ్ల పరిధిలోని ప్రతీ ఇంటికి వచ్చి సరుకులు పంపిణీ చేస్తారన్నారు. సరుకులు తీసుకునే సమయంలో ప్రతీ లబ్ధిదారు వాలంటీర్లకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ల కోఆర్డినేటర్ పైల శ్రీరామ్మూర్తి, బూత్ కన్వీనర్లు గొల్లు శ్రీను, బర్ల చంటి, గొల్లు రాజులనాయుడు, వీఆర్పీ గొల్లు అప్పలనాయుడు, వాలంటీర్‌లు, వీఆర్వో ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి హుండీ ఆదాయం రూ. 89కోట్లు

తిరుమల : తిరుమల శ్రీవారిని ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో 21.68 లక్షల మంది దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో టీటీడీ.. శ్రీవారి దర్శనం, హుండీ ఆదాయం, లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాల పంపిణీ, తలనీలాలు, గదుల వివరాలను వెల్లడించింది.
**దర్శనం** : గతేడాది ఫిబ్రవరిలో 19.93 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా ఈ ఏడాది ఫిబ్రవరిలో 21.68 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు. **హుండీ ఆదాయం** : శ్రీవారి హుండీ ఆదాయం గతేడాది ఫిబ్రవరిలో రూ.83.44 కోట్లు కాగా, ఈ ఏడాది ఫిబ్రవరి లో రూ.89.07 కోట్లు వచ్చింది. **అన్నప్రసాదం** : గతేడాది ఫిబ్రవరిలో 43.94 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదాలు అందివ్వగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో 48.40 లక్షల మంది భక్తులకు అన్నదాన సేవలు అందించారు. **లడ్డూలు** : గతేడాది ఫిబ్రవరిలో 83.91 లక్షల లడ్డూలు అందించగా, ఈ ఏడాది ఫిబ్రవరి లో 82.38 లక్షల లడ్డూలను అందించారు. **తలనీలాలు** : గతేడాది ఫిబ్రవరిలో 6.70 లక్షల మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించగా, ఈ ఫిబ్రవరిలో 7.77 లక్షల మంది తలనీలాలు సమర్పించారు. **గదులు** : గదుల ఆక్యుపెన్సీ గతేడాది ఫిబ్రవరిలో 102 శాతం నమోదు కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో 103 శాతం నమోదైంది.

# అచ్చయ్య కుటుంబానికి అండగా ఉంటాం..

- వైకాపా శ్రేణులపై దాడులు చేస్తే సహించబోము
మంత్రి ధర్మాన కృష్ణదాస్



జలుమూరు : రాజకీయ కక్షతోనే వైకాపా శ్రేణులపై దాడులు చేసే వారిని, దాని తెరవెనుక ఉన్నది ఎంతటి వారినైనా వదిలి పెట్టె ప్రసక్తే లేదని మంత్రి ధర్మాన కృష్ణదాస్ ఘాటుగా హెచ్చరించారు. జలుమూరు మండలం అల్లాడ పేటలో ఇటీవల టీడీపీ నాయకుల దాడిలో మృతి చెందిన వైకాపా నాయకుడు, మాజీ సర్పంచ్ కళ్యాణం అచ్చెయ్య సంతాప సభలో శుక్రవారం ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అడ్రస్ గల్లంతు కానుందని అందుకే ఆపార్టీ నేతలు ఓర్వలేక ఇలాంటి దాడులకు తెగ బడుతున్నారని దుయ్యబట్టారు. అచ్చయ్య కుటుంబ సభ్యులకు పార్టీ అండగా నిలుస్తుందని చెప్పారు. వారి కుటుంబ సభ్యులకే స్థానిక సంస్థల టికెట్ ఇస్తామని స్పష్టం చేసారు. అచ్చయ్య మృతికి కారకులైన వారిని పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసారని, చట్టం తన పని తాను చేసుకు పోతుందని, వారికి కఠిన శిక్ష పడుతుందని అన్నారు.

ముందుగా అచ్చయ్య ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాల మౌనం పాటించారు. సంతాప సభలో యువ నాయకులు డా. ధర్మాన కృష్ణ చైతన్య, జడ్పీటీసీ మెండ విజయశాంతి, మెండ రాంబాబు, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, తంగి మురళీ, ఎం. శ్యామలరావు, పి. ముసలి నాయుడు, ధర్మాన జగన్, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకుంటే చర్యలు

## కోటవురట్ల ఎస్సై సురేష్

కోటవురట్లః రహదారి భద్రత కోసం నిబంధనలు పాటించాలని కోటవురట్ల ఎస్సై సురేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు యువత సహకరించాలని కోరారు. అతి వేగం వద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. లేదంటే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించకుండా ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.

# ఇచ్చిన హామీని నెరవేర్చాం

## ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



నర్సీపట్నం: తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సీపట్నం మున్సిపాలిటీలో ఇంటి పన్నులు తగ్గిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో పన్నులను 25 శాతం తగ్గించిన సందర్భంగా శుక్రవారం అబీద్‌సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో నర్సీపట్నం మున్సిపాలిటీలో పెరిగిన ఇంటి పన్నులను తగ్గిస్తామని హామీ ఇచ్చామని, ఆ హామీ మేరకు 25 శాతం తగ్గించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, నాయకులు గొలుసు నర్సింహమూర్తి, చెరుకూరి సతీష్, మళ్ల గణేష్, ఆరుగొల్లు రాజుబాబు, కర్రి శ్రీనివాసరావు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం వద్ద జైల్‌భరో




నర్సీపట్నం : శ్రామిక మహిళలు, అంగన్వాడీ, ఆశా, మిడ్డేమిల్, విఒఎలకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, రాజకీయ వేధింపులు ఆపాలని, ఇఎస్ఐ అమలు చేయాలని, మతప్రాతిపదికన తీసుకువచ్చిన ఎన్‌పిఆర్, ఎన్ఆర్‌సి, సిఎఎ రద్దు చేయులని డిమాండ్‌ను పరిస్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో జైలుబరో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం ర్యాలీగా అబిద్ సెంటరుకు వచ్చి భారీ మానవహారం నిర్వహించారు. అనంతరం కార్మకులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ఎం.అప్పలరాజు, డి.సత్తిబాబులు మెత్తం 700 మంది సామూహిక అరెస్ట్లు కావడం జరిగింది. ఈ ఆందోళనను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.రూపాదేవి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్రాల అమలు చేస్తూన్న పథకాలలో పని చేస్తున్నా లక్షల మంది మహిళ కార్మకులకు ఉద్యోగ భద్రతా లేదన్నారు. కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. రాజకీయ వేదింపులుకు గురౌతున్నారన్నారు. విఒఎల తొలగింపు త్రభుత్వం ఇచ్చిన జిఒ దీనికి ఉదహరణ అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలనలో కార్మక చట్టాలు 44ను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చారన్నారు. పని ప్రదేశంలో శ్రామీక మహీళాలకు రక్షణ కరువైందన్నారు. చిన్న పిల్లలుండి ముసలి తల్లిల వరకు అత్యవసరాలకు గురౌతున్నారన్నారు. ఎన్నికలలో బిజేపి ఇచ్చిన హమీలు అమలు చేయకుండా కార్మికులను విచ్చినం చేసేందకు మత ప్రాతిపదికన పౌరసత్వం చట్టాన్ని తీసుకోచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాద్యక్షులుఅ ఎల్.గౌరి, రైతు సంఘం జిల్లా ఉపాద్యక్షలు సాపిరెడ్డి నారాయణముర్తి, మీడ్డేమీల్ కార్మిక సంఘం జిల్లా అద్యాక్షలు కె ప్రసన్నా, ఆశా కార్యకర్తల సంఘం నాయకులు ఆరుణ, కెవి సూర్యప్రభ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, బ్రమరాంబ, మంగ, పి.వెంకటస్వామి, కె.దాసు తదితర్లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పేదల ఇళ్ల నిర్మాణాలపై సీఎం సమీక్ష

పాల్గొన్నారు. ఇప్పుడు పట్టాలు పొందుతున్న పేదలతోపాటు, సొంతంగా ఇళ్లస్థలాలు ఉన్న పేదలకూ ఇళ్లు నిర్మిస్తామని, మున్సిపాలిటీలు, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోనే దాదాపు 19.3 లక్షలకుపైగా ఇళ్లను నిర్మించడానికి ప్రణాళికలు వేసినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. గృహనిర్మాణ శాఖలో ఉన్న 4,500 మంది ఇంజనీర్లతోపాటు గ్రామ, వార్డు సచివాలయాల్లో కొత్తగా నియామకం అయిన సిబ్బందిలో 45 వేల మంది కూడా 30 లక్షల ఇళ్ల నిర్మాణ క్రతువులో భాగస్వాములు అవుతారని అధికారులు వెల్లడించారు. మొత్తంగా 45వేల మంది సిబ్బందితో ఈ మహాక్రతువును నిర్వహిస్తామని చెప్పారు.

నాణ్యంగా.. అందంగా..

ఇళ్లన్నీ ఒకే నమూనాలో ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. డిజైన్‌లో కొన్ని మార్పులు చేర్పులు సూచించారు. నిర్మాణం అత్యంత నాణ్యంగా, అందంగా ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. బెడ్‌రూం, కిచెన్, వరండా, టాయిలెట్ ఉండేలా డిజైన్ రూపొందించాలన్నారు. ఇల్లు కట్టిన తర్వాత ఆ ఇంటిపై రూ.25వేల రూపాయల వరకు పావలా వడ్డీకే రుణం ఇచ్చేలా బ్యాంకులతో మాట్లాడాలని, మిగిలిన వడ్డీని ప్రభుత్వమే భరిస్తుందని సీఎం అధికారులకు తెలిపారు. అత్యవసరాలకు ఈ డబ్బు పేదవాడికి చాలా మేలు చేస్తుందని, అధిక వడ్డీలు చెల్లిస్తూ ఇతరులపై ఆధారపడే పరిస్థితి ఉండదని సీఎం అన్నారు. పేదలకు కడుతున్న కాలనీల్లో చెట్లు నాటాలని, డ్రైనేజీ ఏర్పాటుపైనా సరైన ప్రణాళిక అమలు చేయాలని సీఎం ఆదేశించారు. కరెంటు, తాగునీటి వసతి కూడా కల్పించాలన్నారు.

## మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత

ఉందన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ఏపీ పోలీసులు ముందంజలో ఉన్నారన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. దిశా చట్టానికి సంబంధించిన ఫ్రేమ్ వర్క్ పూర్తి చేస్తున్నామని వెల్లడించారు.

మహిళా పీఎస్‌లు అప్‌గ్రేడ్..

'దిశ' చట్టం అమలులో భాగంగా 13 జిల్లాల్లో ప్రత్యేక కోర్టులతో పాటు విశాఖ, తిరుపతిలో 'దిశ' ఫోరెన్సిక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నామని డీజీపీ వెల్లడించారు. మహిళా పీఎస్‌లను 'దిశ' ఉమెన్ పోలీస్ స్టేషన్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని పేర్కొన్నారు. 'దిశ ఎస్ఓఎస్ యాప్' కు ఇరవై ఐదురోజుల్లో 86 క్రియాశీలక కాల్స్ వచ్చాయన్నారు. 26 కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. భర్త వేధింపులు, ఈవ్ టీజింగ్ మెసేజ్‌లపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 'దిశ యాప్'ను రెండు లక్షల మంది డౌన్ లోడ్ చేసుకున్నారని తెలిపారు. 14 వేల కాల్స్ వచ్చాయన్నారు. స్పందనలో 52 శాతం మహిళలు ఫిర్యాదు ఇవ్వడం మార్పునకు నిదర్శనమన్నారు. నేరాలను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు సైబర్ మిత్రా ఏర్పాటు చేసామని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 206 జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయన్నారు. సైబర్ మిత్రకు '9121211100' వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని డీజీపీ పేర్కొన్నారు.

## ఆర్థికమంత్రి భరోసా

బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తో తాను నిరంతరం మాట్లాడుతున్నానని పేర్కొన్నారు. యస్ బ్యాంకు విషయంలో ఆర్‌బీఐ సరియైన పరిష్కారాన్ని సాధ్యమైనంత త్వరంగా తీసుకుంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఖాతాదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ముందుస్తు పరిష్కారంకోసం బ్యాంకింగ్ రెగ్యులేటరీ చాలా త్వరితగతిన ఒక నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఆర్థికమంత్రి హామీతో యస్ బ్యాంకు షేరు భారీగా కోలుకుంది. ఉదయం ట్రేడింగ్‌లో 85 శాతం కుప్పకూలి రూ.5.65 వద్ద 52 వారాల కనిష్టాన్ని నమోదు చేసింది. అనంతరం పుంజుకుని రూ. 17 వద్ద కొనసాగుతోంది.

## రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా హామీల అమలు

90 శాతం హామీలు నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌దే అని కితాబిచ్చారు. దివంగత వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను జగన్ బలోపేతం చేశారని అన్నారు. దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు సీఎం జగన్ నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. వైఎస్ జగన్ దేశంలోనే అత్యంత శక్తివంతమైన నాయకుడని, ఆయన అమలుచేసే పథకాలపై యావత్‌దేశం ఆసక్తి చూపుతోందని పేర్కొన్నారు. సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. 'వ్యవస్థలో మార్పు తెచ్చేందుకు సీఎం నడుం బిగించారు. గడప వద్దకే పరిపాలన అందిస్తున్న ఘనత వైఎస్ జగన్‌దే. ఐదేళ్ల పాలనలో చంద్రబాబు ఖజానాను ఖాళీ చేసి వెళ్లారు. అప్పులు సైతం పుట్టకూడదన్న అక్కసుతో చంద్రబాబు కుట్రలు చేశారు. ప్రజా సంక్షేమాన్ని గత టీడీపీ ప్రభుత్వం విస్మరించింది. అధికార వికేంద్రీకరణపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారు. విశాఖ, రాయలసీమ జిల్లాల్లో జై అమరావతి నినాదాలు చేసి చంద్రబాబు అభాసుపాలయ్యారు. ఆయనకు ఎల్లో మీడియా వత్తాసు పలకడం దురదృష్టకరం. టీడీపీ, కాంగ్రెస్ కలిసి అక్రమ కేసులు పెట్టినా వైఎస్ జగన్ ఎక్కడా భయపడలేదు.

## ఏపీ రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

నామినేషన్ కోసం 8 మంది ఎమ్మెల్యేలు ప్రతిపాదకులుగా ఉండాల్సి ఉండగా, స్వతంత్రులు 10 మంది ఎమ్మెల్యేలను ప్రతిపాదకులుగా చేయాల్సి ఉంటుంది. ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిథ్యం వహిస్తున్న మహ్మద్ అలీ ఖాన్, టీ సుబ్బిరామిరెడ్డి, కే కేశవరావు, తోట సీతారామ లక్ష్మిల పదవీ కాలం ముగియడంతో వారి స్థానంలో కొత్త వారికి అవకాశం రానుంది.

## 'స్థానికం'లో కొత్త సంస్కరణలు

పరిషత్, మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ నేతలు గెలవాలని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. వచ్చే ఉగాది నాటికి 25లక్షల మంది పేదలకు ఇంటిస్థలాలు అందజేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అని వెల్లడించారు.

## విశాఖ జిల్లాలో తల్లి రొయ్యల పరిరక్షణ కేంద్రం

తల్లి రొయ్యలు ఎలాంటి రోగాలకు గురికాలేదని నిర్ధారించుకునే వీలు కలుగుతుందని చెప్పారు. ఈ రెండు కేంద్రాల ఏర్పాటు వలన రోగరహితమైన మంచి నాణ్యత కలిగిన రొయ్య పిల్లలను రైతులకు అందుబాటులోకి తీసురావచ్చు. తద్వారా అత్యుత్తమ నాణ్యత కలిగిన రొయ్యలను ఎగుమతి చేయడానికి మార్గం సుగమం అవుతుందని మంత్రి చెప్పారు.

# ఇంగ్లీష్ భాష ఆవశ్యకతపై అవగాహన




స్థానిక డా. లంకపల్లి బుల్లయ్య పిజి కళాశాల బ్లాక్ 5 సమావేశ మందిరంలో శుక్రవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ విభాగం ఆధ్వర్యంలో విభాగం ప్రారంభించి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా నిర్వహించిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. జిఎస్‌కె చక్రవర్తి అధ్యక్షత వహించారు. సభాకార్యక్రమానికి ముందు పిజి విద్యార్థులు సమర్పించిన మూకాభినయం లఘు నాటికలో మనిషి యొక్క వ్యక్తిగత జీవితంలో అతనిని ఆకర్షించే వివిధ రకాల ఉద్వేగాలు, మంచి కన్నా చెడు భావనలు ఎలా ఆకర్షిస్తాయి, మనస్సాక్షి చెడును ఆచరించడం మంచిదికాదు అని హెచ్చరిస్తున్నప్పటికీ చెడు భావనలైన గర్వం, ఈర్ష్య, అసూయ, పిసినారి తనం, అత్యాశ మొదలైన వాటి ప్రకోపంతో ఎలా దిగజారుతాడో అనే అంశంపై ప్రదర్శించారు. అనంతరం ప్రఖ్యాత కవి షేక్స్పియర్ నాటకాలైన 1)To be or not to be, 2) Antony speech, 3) As you Like it, 4) Macbethµs eath 5) Julius Caesar, 6) The Tempest

నాటకాల్లో ప్రధాన నాయకుల యొక్క పాత్రలను ఏకపాత్రాభినయంగా విద్యార్థులు అభినయం చేసి అహూతుల ప్రశంసలను అందుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొనిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ లాంగ్వేజ్ విభాగం విశ్రాంత ఆచార్యులు డా. పి.విశ్వనాథం మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు ఆంగ్ల భాషలో పటుత్వం కలుగు జేయడానికి అధ్యాపకులు కృషి చేస్తున్నారు అని, పోటీ ప్రపంచంలో ఎటువంటి ఉద్యోగం సాధించాలన్నా ఇంగ్లీష్ భాష ఆవశ్యకత ఎంతైనా అవసరం అని, అలాగే మాతృభాష యందు విచక్షత కలిగి ఉండరిదని ఉద్బోధించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా జి మధుకుమార్ గారు మాట్లాడుతూ పిజి ఇంగ్లీష్ లాంగ్వేజ్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ విశిష్టమైన కార్యక్రమాలు విద్యార్థులలో నూతన ఆవిష్కరణలు చేయడానికి దోహదం చేస్తాయి అని చెప్పారు. విభాగం అధిపతి డా ఎస్ వి ఎస్ ఎన్ శకుంతల గారు విభాగం యొక్క ప్రగతి గురించి నిర్వహించిన వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ ఉత్సవాల సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

# సెకండ్ హ్యాండ్ వాహనములు బదలీ గడువు పొడిగింపు

- వాహన యజమాని పేరు, ఫైనాన్స్ రద్దు ఇతర పనులు
- 3- టైర్ సాఫ్ట్‌వేర్‌లో చేసుకొనుటకు అనుమతులు

విశాఖ సిటీః డీలర్ల వద్ద, గాని, ఫైనాన్సియర్ల వద్ద లేదా వాహనదారుల వద్ద గల సెకెండ్ హ్యాండ్ వాహనములు యొక్క పనులు అనగా వాహన యజమాని పేరు బదిలీ, ఫైనాన్స్ రద్దు, ఫైనాన్స్ నమోదు కొరకు, క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఇతర పనులకు 3 టైర్ సాఫ్ట్‌వేర్‌లో చేసుకొనుటకు రవాణా కమీషనర్, వారు తే. 28.02.2020 నుండి 07.03.2020 వరకు అవకాశం కల్పించియున్నారని తెలిసిందే. అయితే, వాహనదారుల సౌకర్యార్థం రవాణా కమీషనర్ విజయవాడ వారు ఈ నెల 15.03.2020 వరకు పైన తెలిపిన పనులను చేసుకొనుటకు గడువు పొడిగించారు.

ఈ అవకాశాన్ని అందరు వాహనదారులు, డీలర్లు మరియు ఫైనాన్సియర్ల సద్వినియోగం చేసుకోవలెనని తెలియజేస్తున్నారు.

# సింహగిరి ట్రస్టు ఆధ్వర్యంలో మాస్కుల పంపిణీ



సింహాచలం : సింహగిరి చారిటబుల్ ట్రస్ట్ తరపున సింహాచలం గ్రామీణ ఆరోగ్య కేంద్రం లో ప్రపంచాన్ని వణికిస్తున్న కోవిడ్ వైరస్ బారిన పడకుండా ఉండేందుకు సింహగిరి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వి మురళీకృష్ణ ఆధ్వర్యంలో మాస్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మధుసూదన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా కోవిడ్ వైరస్ పై అవగాహన మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన 47వ వార్డు వైకాపా అధ్యక్షుడు పుర్రిసురేష్ యాదవ్

సింథియా/ ములగాడ: పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 47వ వార్డు శ్రీహరిపురం మహాత్మాగాంధీ మార్కెట్ సముదాయం సమీపంవద్ద గెడ్డ ఆధునీకీకరణ, వంతెన పునర్ నిర్మాణం పనుల కొరకు వైకాపా వార్డు అధ్యక్షుడు పుర్రి సురేష్‌యాదవ్ శుక్రవారం శంకుస్థాపన చేసారు. ఈ సంధర్భంగా సురేష్ మాట్లాడుతూ సుమారు 15లక్షల రుపాయల జీవీయంసీ నిధులతో గెడ్డ ఆధునీకీకరణ, వంతెన పునర్మిణానికి పశ్చిమ వైకాపా సమన్వయకర్త మళ్ళ విజయప్రసాద్ ఆదేశాల మేరకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నో ఏళ్ళుగా గెడ్డ పై ఉన్న వంతెన శిధిలావస్థకు చేరుకుందని, మార్కెట్‌కు రాకపోకలు సాగించే ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయంపై స్థానిక ప్రజలు మళ్ళా విజయప్రసాద్ కు విన్నవించగా పునర్నిణానంకోసం చర్యలు చేపట్టారని తెలిపారు. త్వరతిగతిన ఈ పునర్మిణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. వంతెన పునర్మిణం పనులు పూర్తై అందుబాటులోనికి వస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు ఉద్దాబాస్కరావు, అంగరామ్ ప్రసాద్, కృష్ణ, గోపాల్రావు, అప్పలరాజు, బుజ్జి, అంగవర్మ, వెంకటేశ్వర్లు, పెంటారావు, సంపత్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తిని వినియోగించుకున్న దేశాలదే ప్రగతి

## గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ




సాగర్‌నగర్ : పురుసులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలలోను రాణిస్తున్న ప్రస్తుత శతాబ్దిలో స్త్రీ శక్తిని సరి ఆయిన విధంగా ప్రోత్సహించి వినియోగించుకున్న దేశాలే ఆర్థికంగా ప్రగతిని సాధించ గలవని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం గీతం ఉమెన్ ఎమ్‌పవర్‌మెంట్ సెల్ మరియు హెల్ప్‌ఎట్11 స్వచ్ఛంధ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హజరయ్యారు. నిజానికి పురుషులు కంటే మహిళలకే చురుకైన మేధస్సు ఉంటుందని వారిని సమాన అవకాశాలతో ఎదిగే అవకాశం ఇవ్వాలన్నారు. జిల్లా కలక్టర్ సతీమణి, నగర ప్రధమ మహిళ వి.సౌమ్యకీర్తి మాట్లాడుతూ ఆడదే ఆడదానికి శత్రువు అన్న నానుడిని అంతం చేయాలని, స్త్రీలు ఇంటి గెలిచి రచ్చ గెలవాలని సూచించారు. సరిఅయిన సెన్సార్ షిప్ లేకపోవడంతో టివి సీరియల్స్‌లో మహిళల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా క్రూరమైన మనస్తత్వం ఉన్నవారిగా చిత్రీకరిస్తున్నారని పేర్కొన్నారు. స్త్రీలు వంట గదిని దాటి అంతరిక్షం వరకు పెరిగిన అవకాశాలను చేజిక్కించుకోవాలనని పిలుపునిచ్చారు. ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు డాక్టర్ మండపాక శారద మాట్లాడుతూ వేదికలపై మహిళలు సంగీతం పాడటం, నృత్యాన్ని అభినయించడం తప్పుగా భావించే రోజులలో ఎమ్.ఎస్.సుబ్బలక్ష్మి వంటివారు ప్రతి కూల పరిస్థితులను దాటి తమను తాము నిరూపించుకున్నారని తెలిపారు. నేటి కాలంలో సంగీతం తో ఉన్నత శిఖరాలను చేరడానికి పురుషుల కంటే స్త్రీలకే ఎక్కువ అంకాశాలు ఉన్నాయన్నారు.నోవెల్ పేటెంట్ సర్వీసెస్ వ్యవస్థాపకురాలు ఎ.హిమబిందు మాట్లాడుతూ మహిళలు పట్టుదలతో కృషి చేస్తే దేశ ఆర్థి ప్రగతిని మరోమెట్టు ఎక్కించవచ్చునన్నారు. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తే అవరోధాలను అధిగమించ వచ్చునిని తెలిపారు. గాజువాక ఆర్‌టివో ఎ.హిమబిందు మాట్లాడుతూ ఆర్మీతో సహ అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత పెంరిగిందని పేర్కొన్నారు. మహిళలు రాజ్యాంగ పరంగా సంక్రమించిన హక్కులను ఉపయోగించుకోవాల ని సూచించారు. ప్రముఖ క్రీడాకారిణి ఎస్.శ్రీలక్ష్మి క్రీడలలో రాణించడానికి తాను ఎదుర్కొన్న అవమానాలను, సాధించిన విజయాలను వివరించారు. ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ ఐ.వాణి బాలికా రక్షణ ఉద్యమంగా సాగడానికి దారితీసిన పరిస్థితలను తెలియజేశారు. గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ఆర్.అనితారావు మాట్లాడుతూ వరకట్న వేదింపులకు, మరణాలకు వెనక అత్తరూపంలో స్త్రీలే కారణం అన్నారు. అయితే ప్రస్తుతం దేశంలోని చట్టాలు, కోర్టులు మహిళల వైపే అండగా నిలుస్తున్నాయని తెలిపారు. దేశ ప్రగతిలో మహిళల పాత్రను లెక్కించి చూపాల్సి ఉందన్నారు.ప్రముఖ ఆంగ్ల దినపత్రిక పాత్రికేయురాలు రేష్మాజైన్ తన వృత్తి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.హెల్ప్‌ఎట్11 మేనేజర్ విజయ రాధిక మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా డ్రైవర్‌లతో షీ క్యాబ్స్‌ను నగరంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.



గీతం ఉమెన్ ఎమ్‌పవర్‌మెంట్ సెల్ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ జే.బి.సెవెంత్‌లైన్, కన్వీనర్ షేక్ ఖాశీమ్‌బీబీ, తదితరులు పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు అతిధుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

# తండ్రి చావుకు కారణమైన కుమారుడికి ఏడేళ్ళు జైలు శిక్ష

గాజువాక: తండ్రి చావుకు కారణమైన కుమారుడికి ఏడేళ్ళు జైలు శిక్ష, 500 రుపాయల జరిమానాను విదిస్తూ గాజువాక 13వ అదనపు జిల్లాన్యాయ స్థానం జడ్జి రాయసం శివకుమార్ శుక్రవారం తీర్పు నిచ్చారు. మల్కాపురం సి.ఐ. ఉదయభాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాపురం త్రినాధపురంలో నివసిస్తున్న నిలాపు మోహనరావు తన తండ్రి అయిన నిలాపు రమణను 2018 సం. ఏప్రిల్ 8వ తేదీన త్రాగిన మైకంలో తన తండ్రితో గొడవ పడి తండ్రిని కొట్టి, కాలుతో తన్ని, మెడపై కాలుతో బలంగా తొక్కడం వలన తన తండ్రి చనిపోయినట్లు నీలాపు మొహనరావు అక్క ఉమ్మడి జగదీశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేసారు. చార్జిషీటు ధాఖలు చేయగా కేసును పూర్వాపరాలను పరిశీలించిన పిదప నీలాపు మోహనరావే తన తండ్రి మరణానికి కారణమని తేల్చి ముద్దాయి అయిన మెహనరావుకు ఏడేళ్ళు కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 500రు. జరిమానాను, జరిమానాను చెల్లించని యెడల మరో ఆరునెలలు శిక్షను విధిస్తూ గాజువాక 13 అదనపు జిల్లా న్యాయస్థానం జడ్జి శివరాం తీర్పు నిచ్చినట్లు తెలిపారు. ఈ కేసును పబ్లిక్ ప్రోసిక్యూటర్ వెన్నెల ఈశ్వరరావు వాదించినట్లు సి.ఐ. ఉదయకుమార్ తెలిపారు.

# అంతకాపల్లి పంచాయతీలో శ్రీ ముత్యాలమ్మ తల్లి పండగ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

**- 11న తొలివేల్పు ఉత్సాహం, 12న అనుపు మహోత్సవం - అంతకాపల్లి పంచాయతీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడును**





సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి పంచాయతీలోని రావలమ్మపాలెం, అంతకాపల్లి, ఓమ్మివానిపాలెం, గ్రామ ప్రజలు ఇలవేల్పు అయిన శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మ వారి పండుగ మహోత్సవం ఎప్పుడు వస్తుందని ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలు నిరీక్షిస్తున్నారు. ఆ చల్లని తల్లి ,భక్తులు అడిగిన కోరికలు తీర్చే తల్లి ,అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ ఆదిశక్తి స్వరూపిణి శ్రీ ముత్యాలమ్మ తల్లి దర్శనం కోసం ప్రతి ఏటా లక్షలాది భక్తులు మంది మొక్కులు చెల్లించికొని ముక్తిని పొందుతున్నారు .ముత్యాలమ్మ తల్లి పండగ మహోత్సవం ప్రతి సంవత్సరం శివరాత్రి వెళ్లిన తర్వాత ఉత్సవాలు జరుగుతాయి ఈ ఏడాది కూడా శివరాత్రి వెళ్లిన తర్వాత నిర్వహిస్తున్నారు.

ఈ నెల 4 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు తొమ్మిది రోజులు జాతర జరుగుతుందని 11వ తేదీన తొలి వేల్పు ఉత్సాహం, 12వ తేదీ అనుపు మహోత్సవం జరుగునని, 8, 10 తేదీలలో అంతకాపల్లి పంచాయతీ క్రికెట్ టోర్నమెంట్ , మాజీ ఆర్ ఈ సి ఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణ మూర్తి ఆర్థిక సహాయంతో జిల్లా వి ఆర్ ఓ సంఘం అధ్యక్షుడు సబ్బవరపు త్రినాధరామకాసు, రాష్ట్ర వైఎస్‌ఆర్సిపి నాయకులు చొక్కాకుల వెంకట్రావు, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు మాజీ గ్రామ సర్పంచ్ చొక్కాకుల గోవిందా, మాజీ ఆర్ ఈ సి ఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించబడునని, ప్రథమ బహుమతి 10 వేలు ద్వితీయ బహుమతి 8 వేలు నగదు బహుమతి ఇవ్వబడునని సబ్బవరపు నారాయణమూర్తి శుక్ర వారం విలేకరులకు తెలిపారు.

5వ తేదీ గురువారం ఉదయం 5 గంటల నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి ప్రారంభిస్తారు ,6 వ తేదీ శుక్రవారం రాత్రి తల్లి గరగతో ఘటాలతో ఉత్సవాలు ప్రారంభించి రోజు రాత్రి గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా ఉత్సవాలు నిర్వహిస్తారు, 11 వ తేదీ బుధవారం తొలి వేల్పు ఉత్సవం , 12 వ తేదీ గురువారం అనుపు మహోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ ఉత్సవాల్లో తొమ్మిది రోజులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని, ఈ జాతరలో 11 వ తేదీ బుధవారం తొలి వేల్పు కీలక ఘట్టం ఆ తల్లి అంతకాపల్లి పంచాయితీలో అతి పురాతన కాలం నుంచి భక్తులు పూజలు చేస్తూ వస్తున్నారు, కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా వెదజల్లుతూ ప్రతిఏటా మహాశివరాత్రి తర్వాత జరుగుతుందని తెలిపారు, ఈ జాతర ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాగుతోందని ఎన్నిసార్లు చూసినా మళ్లీ మళ్లీ చూడాలనుకుంటారు, బుధవారం రాత్రి 9 గంటల నుంచి అమ్మవారి ఘట్టాలు ,పూల రథం, గుర్రాలు తో సంబరం పురవీధుల్లో ఊరేగించి 10 గంటల నుంచి భారీ బాణాసంచా కాల్పులు ప్రదర్శన హైలెట్ గా నిలుస్తుందని అన్నారు.

అనంతరం రాత్రి 11 గంటల నుండి రామాన్యయుద్ధం నాటకం యుద్ధ సన్నివేశం, గయోపాఖ్యానం నాటకం యుద్ధ సన్నివేశం అను పౌరాణిక రెండు యుద్ధ సన్నివేశాలు , రాముడు పాత్ర తిరుమల తేజ ( అనంతపురం) , ఆంజనేయుడు పాత్ర జి పి రాజు ( ఏలూరు), కృష్ణుడు పాత్ర జై రాజు (తణుకు) , అర్జునుడి పాత్ర డి రామకృష్ణ ( అనంతపురం) వారిచే నిర్వహించబడును అని తెలిపారు. 12 వ తేదీ గురువారం అనుపు మహోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అని తెలిపారు సాయంత్రం మూడు గంటల నుంచి అనుపు మహోత్సవం జరుగుతుందని తెలిపారు రాత్రి 7 గంటల నుంచి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడును ఈ జాతరకు వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈ జాతరకు ఉత్తరాంధ్ర నుండి వేల సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు, ఈ పండుగకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు పోలీసు వారి నుండి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు, గుడి వద్ద భక్తులు ఆర్థిక సహాయంతో మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు ,పులహారు ప్యాకెట్లు, ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు ,భక్తులు అత్యధిక సంఖ్యలో ఈ జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు

# కంటివెలుగు ఫేజ్-3 కార్యక్రమానికి విశేష స్పందన



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిది జ్యోతి నగర్ జీవీఎంసీ వార్డు కార్యలయం వద్ద బుధవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వై .ఎస్ .ఆర్ కంటివెలుగు పేస్ -3 కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈమేరకు 55 సంవత్సరాలు పై బడ్డ వృద్దులు వివిద కంటిపరీక్షలు నిర్వహించుకున్నారు. వైద్య పరిక్షలు నిర్వహించుకున్న వృద్దులకు వార్డు సచివాలయం కర్యదర్శులు , ఎ .ఎన్ .ఎం లు లబ్ది వై .ఎస్ .ఆర్ కంటివెలుగు మెడికల్ కార్డు లు అందజేసారు . పరిక్షలు నిర్వహించుకున్న వృద్దులకు ఉచితంగా మందులు అందజేశారు. కంటి అద్దాలు , శస్త్ర చికిత్స అవసరం వున్నవా రికి ప్రభుత్వ వైద్యులు సూచనల మేరకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్స తోపాటుగా కంటి అద్దాలు అందజేయడం జరుగు తుందన్నారు . శుక్రవారం నిర్వహించిన కంటివెలుగు పేస్ -3 శిబరంలో మొత్తం 66 మంది కంటి పరిక్షలు నిర్వహించుకోగా అందులో 56 మంది వృద్దులకు శస్త్ర చికిత్స , కంటి అద్దాలు అవసరముంటుందని సచివాల యం ఎ .ఎన్ .ఎం కె .అనిత తెలియజేసారు. ప్రతి అవ్వ , తాతలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సధ్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సచివాలయం కర్యదర్శులు ఎ .ఎన్ .ఎం లు తదితరులు పాల్గున్నారు.

# నూతన ట్రస్టు బోర్డు సభ్యురాలని సన్మా నించిన సింహగిర వర్తక సంఘంనాయకులు



సింహాచలం: నూతనంగా నియమితులైన అప్పన్న ఆలయ ట్రస్టు బోర్డుసభ్యురాలు సిరిపురపు ఆశాకుమారిని శుక్రవారం నాడు సింహగిరి వర్తక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు ముందుగా వర్తక సంఘం అధ్యక్షుడు కర్రి సత్తిబాబు ఆమెను పూల భోకేను అందించి సాలువ కప్పి సింహాద్రి నాథుని చిత్ర పటాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కి వర్తకుల సమస్యల పై సహాయ సహకారాలు అందించాలని వీరు కోరారు. ఈకార్యక్రమంలో బంటు బిల్లిమహేష్ వరహాలురెడ్డి బలిరెడ్డి అప్పలరాజు దొంతల శంకర్రావుస్వర్ణ పూడి చిన్నారావ్ సానబోయిన రాజ స్వామి తూము రోతు నర్సింగ్ రావు కొలుసు ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సవాళ్లను దీటుగా ఎదుర్కొంటాం

మన ప్రజాస్వామ్యం అనేక సవాళ్ళను ఎదుర్కొంటున్నది. అయినా సవాళ్ళను ఎదుర్కొనే పరిణతి భారతీయ సమాజానికి ఉందని అనేక సందర్భాల్లో రుజువైంది. మన రాజ్యాంగ వ్యవస్థలు కూడా బలంగా ఉన్నాయి. రాజ్యాంగ పరిధిలో సంక్షోభాలను అధిగమించడం మనకు కొత్త కాదు. ఈ వాస్తవాలను విదేశాలకు నిర్ద్వంద్వంగా చెప్పగలిగే నైతికస్థైర్యం మనకు ఉండాలి. ఏ మాత్రం అవకాశం దొరికినా మన దేశంపై వేలెత్తి చూపడానికి కొన్ని దేశాలు సిద్ధంగా ఉన్నాయి. మనలో మనం ఎట్లా ఉన్నా ఇతర దేశాలకు తలదూర్చే అవకాశం ఇవ్వకూడదు. పార్లమెంటు ఉభయసభల్లో చర్చకు బదులు రచ్చ చేయడం ఆందోళనకర స్థాయికి చేరుకున్నది. గురువారం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏడుగురు ఎంపీలను స్పీకర్ లోక్‌సభ నుంచి బహిష్కరించవలసి రావడం చట్టసభల్లో పరిస్థితిని ప్రతిబింబిస్తున్నది. సోమవారం నుంచి ప్రతిపక్షాలు సభకు అంతరాయం కలిగిస్తూనే ఉన్నాయి. లోక్‌సభలో సోమవారం నాడు అధికార, ప్రతిపక్షసభ్యుల మధ్య తోపులాట సాగడం ఒక అవాంఛనీయ ఘటన. ఆ తర్వాత రోజూ కార్యక్రమాలకు ఆటంకం కలగడంతో స్పీకర్ ఓం బిర్లా వివిధ రాజకీయపక్షాల పెద్దలతో సమావేశం ఏర్పాటుచేశారు. కానీ ఆయన ప్రయత్నాలు ఫలించలేదు. సభలోని ఘటన పట్ల ఆవేదన చెందిన స్పీకర్ రెండురోజుల పాటు పార్లమెంటుకు వచ్చి కూడా అధ్యక్ష స్థానంలో కూర్చోలేదు. ఆ తర్వాత కూడా అదే గందరగోళం. సభాధ్యక్ష స్థానం ముందు భాగంలోకి చొచ్చుకువచ్చి రచ్చ చేస్తే చర్య తీసుకుంటామని స్పీకర్ హెచ్చరించారు. వరుస ఆటంకాలు చివరికి కాంగ్రెస్ సభ్యుల బహిష్కరణకు దారితీసాయి. రాజ్యసభలోనూ కార్యక్రమాలు సజావుగా సాగడం లేదు. కాంగ్రెస్ తదితర ప్రతిపక్షాల సభ్యులు అంతరాయం కలిగిస్తుండటంతో ఆగ్రహించిన రాజ్యసభ చైర్మన్ ఇది పార్లమెంటా లేక బజారా అని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో ఇటీవల జరిగిన అల్లర్లపై సభలో చర్చించాలని కాంగ్రెస్ పార్టీ పట్టుపడుతున్నది. హోలీ అనంతరం పదకొండవ తేదీన చర్చ జరపడానికి స్పీకర్ హామీ ఇచ్చారు. కాదు వెంటనే చర్చించాలని కాంగ్రెస్ పార్టీ పట్టుపడుతున్నది. ఈ విషయమై చర్చ సాగేవరకు ఇత ర చర్చలకు అంతరాయం కలిగిస్తూనే ఉంటామని అంటున్నది. ఏ అంశంపై అయినా ఒక మెట్టు దిగడానికి ఇరుపక్షాలూ సిద్ధంగా ఉండాలి. నాలుగురోజులు అటూఇటూ ఏదో ఒక దగ్గర అంగీకారానికి వస్తే బాగుండేది. సభా కార్యక్రమాలకు ఏ పార్టీ అటంకం కలిగించి నా గర్హనీయమే. ప్రతిపక్షమంటే గొడవలు చేయడమనే సంస్కృతి రాజకీయపక్షాల్లో పేరుకుపోయింది. బీజేపీ కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదేవిధంగా వ్యవహరించింది. 2009 నుంచి 2014లో అధికారంలోకి వచ్చేవరకు బీజేపీ ప్రతిపక్షంగా నిరంతరం ఆటంకాలు కలిగించింది. లోక్‌సభ కార్యక్రమాలు 2009లో 93 శాతం జరిగితే, 2013 నాటికి 46 శాతానికి పడిపోయాయి. ఆటంకాలు కలిగించడం కూడా సభా కార్యక్రమాలలో భాగమే అని ఆ పార్టీ నాయకులు సమర్థించుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవడానికి, వివిధ అంశాలపై ఒత్తి డి పెట్టడానికి ప్రతిపక్షాలు గొడవలు చేయడం ఏ దేశ పార్లమెంటులోనైనా మామూలే. కానీ ఆటంకాలే ఎక్కువై సభా కార్యక్రమాలు తగ్గడం పార్లమెంటు ప్రమాణాల పతనానికి సూచన. పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు శుక్రవారం నాడు స్పీకర్ ఓం బిర్లా ఒక సందర్భంలో మాట్లాడుతూ- సభా కార్యక్రమాలకు ఆటంకం కలుగకుండా నివారించడానికి చట్టాన్ని తెస్తున్నట్టు వెల్లడించారు. తాము తేబోయే చట్టం కఠినంగా ఉంటుందనీ, రాష్ట్రాల శాసనసభలకు కూడా వర్తిస్తుందని తెలిపారు. సభాకార్యక్రమాలకు అంతరాయాలను నివారించడంపై కొంతకాలంగా చర్చ సాగుతున్నది. గతేడాది నవంబర్‌లో సభాపతుల సమావేశంలో కూడా ఈ విషయమై చర్చ జరిగింది. కనీసం చట్టం తేవడం వల్లనైనా సభా కార్యక్రమాలు గౌరవప్రదంగా సాగితే మంచిదే. మన ప్రజాస్వామ్యం అనేక సవాళ్ళను ఎదుర్కొంటున్నది. అయినా సవాళ్ళను ఎదుర్కొనే పరిణతి భారతీయ సమాజానికి ఉందని అనేక సందర్భాల్లో రుజువైంది. మన రాజ్యాంగ వ్యవస్థలు కూడా బలంగా ఉన్నాయి. రాజ్యాంగ పరిధిలో సంక్షోభాలను అధిగమించడం మనకు కొత్త కాదు. ఈ వాస్తవాలను విదేశాలకు నిర్ద్వంద్వంగా చెప్పగలిగే నైతికస్థైర్యం మనకు ఉండాలి. ఏ మాత్రం అవకాశం దొరికినా మన దేశంపై వేలెత్తి చూపడానికి కొన్ని దేశాలు సిద్ధంగా ఉన్నాయి. మనలో మనం ఎట్లా ఉన్నా ఇతర దేశాలకు తలదూర్చే అవకాశం ఇవ్వకూడదు. కానీ క్లిష్టసమస్యలు ఎదురైనప్పుడు పార్లమెంటుసభ్యులు కూడా రాజకీయాలే ప్రధానంగా వ్యవహరించడం వల్ల నవ్వేటో ళ్ళ ముందు జారిపడినట్టవుతున్నది. పార్లమెంటు సభ్యులు బాధ్యత గల ప్రజా ప్రతినిధులు. వారు పార్లమెంటులో వ్యవహరించే తీరుపై ఎటువంటి ఆంక్షలు ఉండకూడదు. కానీ తదనుగుణమైన బాధ్యతను వారు కనబరచకపోవడమే విచారకరం.

# కరోనా వ్యాపించకుండా ముందస్తు చర్యలు

**- ప్రజలను ఆందోళనకు గురిచేయద్దు - రాష్ట్రంలో కరోనా కేసు నమోదు కాలేదు**

**ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి**



తాడేపల్లి : రాష్ట్రంలో కరోనా వైరస్(కోవిడ్-19) నిరోధానికి తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కీలక సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి, సీఎం కార్యాలయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పీవీ రమేష్‌లతోపాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. కరోనా వ్యాపించకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలను ఈ సందర్భంగా అధికారులు సీఎం వైఎస్ జగన్‌కు వివరించారు. దీనిపై సీఎం జగన్ స్పందిస్తూ.. ప్రజలను ఆందోళనకు గురిచేయాల్సిన అవసరం లేదన్నారు.

ప్రజలకు జాగ్రత్తలు సూచించడంతోపాటు.. కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనుమానిత కేసులుంటే వారికి వెంటనే వైద్య సదుపాయం అందేలా చూడాలని చెప్పారు. గ్రామ సచివాలయాలను కరోనా వైరస్ నిరోధంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. కరోనా వైరస్ సోకితే ఏం చేయాలి, ఏం చేయకూడదనే దానిపై గ్రామ, వార్డు సచివాలయాలకు సమాచారం పంపాలని సూచించారు. అనంతపురం, విజయవాడల్లో ప్రత్యేక వార్డుల నిర్వహణకు రూ. 60 కోట్లు , ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి రూ. 200 కోట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. విదేశాల నుంచి రాష్ట్రానికి వచ్చినవారి వివరాలు సేకరిస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు. వారిని సంప్రదించి ఆరోగ్య వివరాలు సేకరించడంతోపాటు.. జాగ్రత్తలు సూచిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాలేదని తెలియజేశారు. 24 అనుమానిత కేసుల్లో 20 నెగెటివ్ వచ్చాయని.. మరో నాలుగింటికి సంబంధించి రిపోర్ట్స్ రావాల్సి ఉందని వివరించారు.

**వైద్య సిబ్బందికి శిక్షణ ఇప్పిస్తున్నాం :అధికారులు**

కరోనా నిరోధక చర్యల్లో భాగంగా రాష్ట్రంలోని వైద్య సిబ్బందికి తగిన శిక్షణ ఇప్పిస్తున్నాం. ముందస్తుగా 351 బెడ్లు, 47 వెంటిలేటర్లు, 1.10 లక్షల మాస్కులు, 12,444 పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్‌మెంట్లు సిద్ధం చేశాం. మరో 12 వేల పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్‌మెంట్ కొత్తగా కొనుగోలు చేయడంతోపాటు, మరో 50 వేల మాస్కులు కూడా అందుబాటులో ఉంచుతాం. ఐసోలేషన్ వార్డులను ప్రధాన ఆస్పత్రికి దూరంగా ఏర్పాటు చేస్తున్నాం. అన్ని రకాల సదుపాయాలతో వాటిని ఏర్పాటు చేస్తున్నాం. అనంతపురం, విజయవాడల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను కరోనా వైరస్ కేసు బాధితులకు చికిత్స అందించడానికి సిద్ధంచేస్తున్నాం. కరోనా వైరస్ అనుమానిత లక్షణాలు ఉన్నాయని ఎవరైనా కాల్‌చేస్తే ప్రభుత్వ అంబులెన్స్‌లో నేరుగా ఆస్పత్రికి తరలించేలా ఏర్పాట్లు చేస్తాం. రోగిని తరలించిన వెంటనే ఆ అంబులెన్స్‌ను పూర్తిగా స్టెరిలైజ్ చేస్తాం. దీనికి సంబంధించిన ప్రొటోకాల్స్ రూపొందించుకున్నాం. ఎక్కడైనా పాజిటివ్ కేసు వస్తే ఆ ఇంట్లో ఉన్నవారికి, చుట్టుపక్కల వారిపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచుతాం. విదేశాలనుంచి వచ్చిన వారు ఎవరైనా 14 రోజులు సెల్ఫ్ ఐసోలేషన్‌లో ఉండాలని చెప్తున్నామని అధికారులు సీఎం వైఎస్ జగన్‌కు తెలిపారు.

## వనదుర్గ ఆలయంలో
# ఘనంగా చండీహోమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యహవచనం, అమ్మ వారికి మూల, మంత్ర జపములు, సప్తపతి పారాయణ ములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఇంద్రగంటి నరసింప ాముర్తి ఆద్వర్యంలో దేవులపల్లి ప్రసాద్, చల్లపల్లి.ప్రసాద్ శర్మ,ముత్య. వెంకట్రావు, కూచిభట్ల ప్రసాద్ మరియు వేద పండితులు, అర్చకులు నిర్వహించారు.

ఈ కార్య క్రమంలో ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు. వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదములు అందజేశారు.

# సిఐటియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



అచ్యుతాపురం : రాజ్యంగా స్ఫూర్తికి విరుద్ధంగా , మత ప్రాతిపదికిన పౌరసత్వ ఇచ్చే ఎన్ఆర్ సి , సిఏఏ , ఎన్ పి ఆర్ వ్యతిరేకిస్తు గవర్నర్ కు అందించేందుకు శుక్రవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో సిఐటియు ఆద్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు సిఐటియు నాయకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము , మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ విలేజ్ క్లినిక్‌లలో ఆర్ఎంపి, పిఎంపిలకు అవకాశం కల్పించాలి

**- రాష్ట్ర ప్రాధమిక వైద్య సంఘాల సమాఖ్య సంఘం డిమాండ్**

**- కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, కార్యదర్శి కరెళ్ళ.గణపతిరావు**



విజయవాడ : విజయవాడ స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన రాష్ట్ర ప్రాధమిక వైద్య సంఘాల సమాఖ్య సంఘాల కార్యవర్గ సమావేశంలో రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల రాష్ట్ర ప్రతినిధులు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కరెళ్ళ.గణపతిరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి గ్రామ,వార్డు సచివాలయలలో పేద ప్రజల లకు ప్రాధమిక వైద్యం అందించే కార్యక్రమం విషయంలో తండ్రిని మించిన తనయునిగా కొనియాడుతూ కీ.శే.వైయస్.రాజశేఖరరెడ్డి వైద్య ఆరోగ్య విషయంలో పేదలకు ఆరోగ్యశ్రీ,అత్యవసర సమయాలలో 108,గ్రామీణ పేదలకు 104 ద్వారా అనే వైద్య సేవలు అందించారని, అదేవిధంగా సుమారు ఐదు దశాబ్దాలు గా గుర్తింపు కోసం పోరాటాలు చేస్తున్న గ్రామీణ ప్రాధమిక వైద్యులను (ఆర్.ఎం.పి,పిఎంపి తరహ వైద్యులకు) కమ్యూనిటీ పారామెడిక్స్ గా గుర్తిస్తూ 429 జిఓ విడుదల చేసి 1000 గంటలు శిక్షణ నిచ్చి గ్రామీణ వైద్యుల కలలు నిజం చేసారని,మహానేత మరణానంతరం వచ్చిన ప్రభుత్వాలు ఆ జిఓ ను రద్దు చేసి మా ఆశలు అడియాసలు చేసారన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర లో గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం లో తప్పక గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారని, కావున ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నేతగా పేరు తెచ్చుకుంటున్న జగన్మోహన్ రెడ్డి త్వరలో ఏర్పాటు చేస్తున్న విలేజ్ హెల్త్ క్లినిక్ లలో గతంలో శిక్షణ పొందిన గ్రామీణ వైద్యులను సామాజిక ఆరోగ్య కార్యకర్త గా గుర్తిస్తూ స్థానిక ఆరోగ్య కేంద్రాలలో ఉపాధి అవకాశం కల్పంచాలని కోరారు.

అదే విధంగా గ్రామీణ వైద్యుల డిమాండ్ లను తెలియజేసారు.

1)గతంలో కమ్యూనిటీ పారామెడిక్స్ శిక్షణ పొందిన ఆర్ఎంపి,పిఎంపి లకు నేడు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విలేజ్ క్లినిక్ లలో అసిస్టెంట్ ప్రొవైడర్స్ గా తీసుకొని గౌరవ వేతనాన్ని ఏర్పాటు చేయాలి.

2)గతంలో పారామెడిక్స్ శిక్షణ తరగతులు నిలిచిపోయిన వారికి శిక్షణ పుణః ప్రారంభించి వారికి కూడా దశల వారీగా విలేజ్ క్లీనిక్ లలో అవకాశం కల్పించాలి.

3) గ్రామీణ వైద్యులకు వ ృత్తి పరిరక్షణ కల్పించాలి. 4)50 సంవత్సరములు నిండిన ఆర్ఎంపి,పిఎంపి లకు రు.5,000/- చొప్పన ఫెన్సన్ సౌకర్యం కల్పించాలి. 5)పేద,బడుగు,మధ్య తరగతి కుటుంబాలకు కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు కూడా గ్రామీణ వైద్యులకు కల్పించాలి. 6)2010 నుండి 2020 వరకు గ్రామీణ వైద్య వ ృత్తి లో జీవనం సాగిస్తున్న వారిని కూడా కమ్యూనిటీ పారామెడిక్ శిక్షణ విభాగంలోకి పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు,సెక్రటరీ కరెళ్ళ.గణపతిరావు,ఆర్గనైజేషన్ సెక్రటరీ సియస్.కుమార్, కోశాధికారి సత్తారు.రాజశేఖర్, ఉపాధ్యక్షులు ఎన్‌కోటేశ్వరరావు, సత్యనారాయణ మరియు కిషోర్, బొప్పన లక్ష్మణరావు, జె.కె.రామ్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్యం కోసం కష్టంగా కాకుండా ఇష్టంతో కృషి చేయండి

**- నర్సీపట్నం ఓఎస్‌డి కృష్ణారావు - ఘనగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం**



మాట్లాడుతున్న ఓఎస్‌డి కృష్ణారావు

నర్సీపట్నం : లక్ష్యం ఎంత పెద్దదైనా దాన్ని సాధించే క్రమాన్ని కష్టంగా కాకుండా ఇష్టంతో స్వీకరించినప్పుడే విజయాలు లభిస్తాయని నర్సీపట్నం ఓఎస్‌డి ఆపరేషన్స్ బి.కృష్ణారావు అన్నారు. శుక్రవారం నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 36వ వార్షికోత్సవంకు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారావు మాట్లాడుతూ మూడు గంటల పాటు చూసే సినిమా బాగుందా లేదా అనే విషయాన్ని కనుక్కున్నాకే అందులో వినోదం, హాస్యం కలిగించే అంశాలు ఉన్నాయా లేదా అని చూసుకొని మరీ సినిమా చూస్తామని, అదే 30 సంవత్సరాల జీవిత స్థిరత్వానికి సంబంధించిన ఉద్యోగం సాధించాలంటే దాని గురించి ఇక ఎంతగా ఆలోచించాలో విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. సినిమా బాగుండక పోతే మూడు గంటలే నష్టపోతామని అదే జీవితంలో స్థిరపడడానికి చేసే ప్రయత్నం విఫలమైతే భవిష్యత్ అంతా బాధపడవలసి ఉంటుందన్నారు. కాబట్టి విద్యార్థులు తమ భవిష్యత్ పట్ల తగిన శ్రద్ధ వహించి స్థిర పడాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డా.పైడి వెంకట్రావు కళాశాల వార్షిక నివేదికను చదివి వినిపించారు. తదుపరి వివిధ పోటీల్లో విజేతలైన వారికి ముఖ్య అతిథి కృష్ణారావు చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం కృష్ణారావును కళాశాల పక్షాన ప్రిన్సిపాల్, అధ్యాపక వర్గం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లతతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఓఎస్‌డి

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల కైవసం చేసుకుంటాం

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



నర్సీపట్నం : ఈ నెలలోనే జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసిపి పార్టీ కైవసం చేసుకుంటుందని, దీనిని నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే కృషిచేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శుక్రవారం నర్సీపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్చి నెలలోనే అన్ని ఎన్నికలు జరుగుతున్నందున కార్య కర్తలు, నాయకులు సైనికుల్లా పని చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలే మన ముందున్న అస్త్రమన్నారు. గ్రామాల్లో ఎటువంటి వర్గ విభేదాలు లేకుండా పార్టీ అభ్యర్ధులను గెలిపించుకోవాలన్నారు. గత ప్రభుత్వం నర్సీపట్నం మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్నులను తగ్గించలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే ఎన్నికల హామీలో ఇచ్చినట్లుగా 25 శాతం ఇంటి పన్నులు తగ్గించామన్నారు. దీనికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి సత్య నారాయణకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి అభ్యర్ధుల గెలుపుకు శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ,అంకంరెడ్డి జమీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలు

పెద్దాపురం : శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందుశుక్రవారం దేవస్థానం ప్రాంగణంలో దేవస్థానం చెందిన వివిధ రకాల లైసెన్సు హక్కుల కొరకు టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలు జరిగినవి. పాటల వివరములు

1. కొబ్బరి చెక్కలు వేలం పాట: 7,25,000/-; 2. గాజులు చీరలు వేలం పాట: 20,21,999/-; 3. కంకణములు వేలం పాట: 3,00,000/-; 4. తలనీలాల వేలం పాట: 31,000/-

ఈ వేలం పాటలు కాకినాడ తనిఖీదారు, దేవదాయ ధర్మదాయ శాఖ కాకినాడ వారి సమక్షంలో నిర్వహించబడినవి.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ. 6,92,999/-

## రియల్ మీ 6 సిరీస్ స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణ

విశాఖపట్నం : ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న స్మార్ట్ఫోన్ బ్రాండ్ రియల్ మీ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆఫర్లను శుక్రవారం విడుదల చేసినట్లు రియల్ మీ ఇండియా సీఈఓ మాధవ్ శేత్ తెలిపారు. రియల్ మి 6 మరియు రియల్ మి 6 ప్రో స్మార్ఫోన్లు, రియల్ మి 6 మరియు రియల్ మి 6 ప్రో రెండూ 90 హెర్ట్జ అల్ట్రా స్మూత్ డిస్ప్లే, 64 ఎంపి-ూ× క్వాడ్ కెమెరా, 30 డబ్ల్యూ ఫ్లాష్ ఛార్జ్ (60 నిమిషాల్లో 100% ఛార్జ్) మరియు రియల్ మి యుఐ ఆండ్రాయిడ్ 10 ఆధారంగా కొత్త ఫీచర్లతో పనిచేస్తాయి. రియల్మీ తన మొట్టమొదటి బ్యాండును విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది, ఇది పెద్ద 0.96 అంగుళాల కలర్ డిస్ప్లే, యుఎస్బి డైరెక్ట్ ఛార్జ్ మరియు హార్ట్ రేట్ మానిటర్తో వస్తుంది. రియల్ మి 6 అధిక-పనితీరు గల మీడియాటెక్ హెలియో జి 90 టి వాశీజ తో శక్తినిస్తుంది, ఇది కామెట్ వైట్ మరియు కామెట్ బ్లూ అనే రెండు రంగు ఎంపికలలో లభిస్తుంది. ఈ స్మార్ట్ఫోన్ 3 మెమోరీలో వస్తాయి 15,999 ధరకే వద్ద మార్చి నుండి 2020 అమ్మకానికి వెళ్తుంది. అలాగే, రెండు సిమ్ కార్డులు మరియు ఒక న్యూ కార్డ్ (256+దీ వరకు) కోసం 3-కార్డ్ స్లాట్లను కలిగి ఉంటుంది. క్వాల్కామ్ స్నాప్డ్రాగన్ 720 జి మొబైల్ ప్లాట్ఫామ్తో వచ్చిన మొట్టమొదటి స్మార్ట్ఫోన్ రియల్మీ 6 ప్రో మరియు 3-కార్డ్ స్లాట్లతో కూడి ఉంది. రియల్మీ 6 ప్రోలో మొత్తం 6 కెమెరాలు ఉన్నాయి.

## లాటరీ పద్ధతి పై ఇల్లులు కేటాయింపు

పెద్దాపురం: పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో ప్రధాన మంత్రి ఆవాస యోజన వై.ఎస్.ఆర్. (జగన్) హౌసింగ్ పథకంలో నిర్మించిన ఫ్లాట్లు నందు మిగిలిన రూ.500/- లు ఫ్లాట్లు -112, రూ. 50,000/ లు ఫ్లాట్లు - 25, రూ. 1,00,000/- లు ఫ్లాట్లు - 72 మంది వెరశి మొత్తం 209 మందికి "నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం" లో ఇండ్ల కొరకు దరఖాస్తు దాఖలు చేసుకొనిన అర్హులకు వెలమ కమ్యూనిటీ హాలు నందు శుక్రవారం లబ్ధిదారుల సమక్షంలో వారిచే లాటరీ పద్ధతి పై ఇల్లులు కేటాయించడమైనది.

## భాజపా ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీళ్ళు పంపిణీ



భీమినిపట్నం : భీమిలి తీరంలో సాగర సంగమం సందర్భంగా స్నానమాచరించిన భక్తులకు భాజపా ఆధ్వర్యంలో మజ్జిగ మంచినీళ్ళు పంపిణి చేసారు. భీమిలి అర్బన్ అధ్యక్షులు డా. సత్తరవు వాయునందనరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఉప్పాడ అప్పారావు, నగర పార్టీ కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి, భీమిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రావు, రూరల్ అధ్యక్షుడు బత్తిన వెంకట రమణ, మహిళా నాయకురాలు కుంది పరిమళ, అర్బన్ ప్రదాన కార్యదర్శి రాజ్ కుమార్ పురోహిత్, కార్యదర్శి కంచు బోయిన రాజారావు, కార్యదర్శి శిరపు మహేష్ రెడ్డి, కోశాధికారి పల్లా భరత్ కుమార్, యువమోర్చ కార్యదర్శి చిక్కాల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణన్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఐదుగురు విద్యార్థులు మెరిట్ స్కాలర్‌షిప్స్‌కు ఎంపిక



యానాం : స్థానిక డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ ఆర్ట్స్ విద్యార్థులు - పుగాకు వెంకట రమణ (బి.కామ్.), కోడూరి పాం మల్లాడి కరుణ (బి.కామ్.), కొలు పవన్ గాయత్రి (బి.కామ్.), మరియు వంకాయల వెంకట మౌనిక (బి.ఎస్.సి-జువాలజీ) కేంద్ర ప్రభుత్వం తరపున అందించే "సెంట్రల్ సెక్టార్ స్కీం అఫ్ స్కాలర్ షిప్స్ ఫర్ కాలేజ్ అండ్ యూనివర్సిటీ స్టూడెంట్స్" మెరిట్ స్కాలర్ షిప్స్‌కు ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా. వరుగు భాస్కర్ రెడ్డి తెలియజేశారు. ఈ స్కాలర్‌షిప్ కు ఎంపిక అయిన ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 10,000/- చొప్పున డిగ్రీ మూడు సంవత్సరాలకు 30,000/, 5గురు విద్యార్థులకు కలిపి మొత్తం 1,50,000/ అందజేయనుందని తెలియజేశారు. కాలేజీ యాజ మాన్యం చొరవతో విద్యార్థులు సకాలంలో అప్లికేషన్ ప్రక్రియ పూర్తి చేసి స్కాలర్ షిప్ పొందారని తెలియజేస్తూ ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపిక అయిన విద్యార్థులను ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది మరియు సహ విద్యార్థులు అభినందించారు. కళాశాల జంతు శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. జె చంద్రశేఖరరావు కాలేజీకి సంబంధించి "ఇన్ స్టిట్యూట్ నోడల్ ఆఫీసర్ ఫర్ నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్" గా వ్యవహరిస్తున్నారని, విద్యార్థులు ఇక మీదట ఆఫ్‌లైన్లో గాని, ఆన్‌లైన్‌లో స్కాలర్ షిప్ కు సంబంధించిన సమాచారం కోసం నోడల్.. సంప్రదించాలని తెలియజేశారు.

# చంద్రబాబు దిష్టిబొమ్మ దగ్ధం



అక్కయ్యపాలెం : విశాఖను రాజధాని చేయకుండా శాసన మండలి లో అడ్డుకున్న చంద్రబాబు ఇటీవలే విశాఖ వచ్చినప్పుడు ప్రజల తరపున నిరసన తెలియజేసిన వైకాపా నాయకులను అరెస్ట్ చేయించారు. అందుకు నిరసనగా శుక్రవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె కె రాజు పిలుపు మేరకు వై కా పా ఉత్తర నియోజకవర్గ కార్యాలయం వద్ద చంద్రబాబు దిష్టి బొమ్మ ను దగ్ధం చెసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ చంద్రబాబు ఉత్తరాంధ్ర ద్రోహి అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పరేటర్లు, రాష్ట్ర పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, పార్లమెంట్ నాయ కులు, వార్డ్ అధ్య క్షులు, సీనియర్ నాయ కులు, కార్యకర్తలు, అధిక సంఖ్యాలో పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌కె గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



యానాం : స్థానిక ఎస్ఆర్‌కె గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల మరియు తాలూకా న్యాయసేవల కమిటీలు సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన లీగల్ సేవా కమిటీ ఛైర్మన్ ఎం.చంద్రిక మాట్లాడుతూ స్త్రీకి రక్షణ లేకపోతే సమాజానికి శాంతియుత వాతావరణం అనేది ఉండదు. ఆడపిల్లలను కాపాడటం ద్వారా ఒక తల్లిని, చెల్లిని రక్షించుకున్నవారం అవుతారని తెలిపారు. యానాం జిల్లా కోర్టు వద్ద ఉన్న కంప్లయింట్ బాక్స్‌లో స్త్రీలకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులను ఉంచినా సత్వరమే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. సలాది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగం స్త్రీల రక్షణకు అనేక చట్టాలు కల్పించినా వాటిని సద్వినియోగం చేయడం వల్లనే స్త్రీలకు అన్యాయం జరుగు తుందని తెలిపారు. న్యాయవాది కమిడి విజయకుమార్ మాట్లా డుతూ స్త్రీల సమస్యలకు సంబం ధించి కంప్లయింట్ ఇచ్చే విధానం గురించి వివరించారు. స్త్రీలు వారి యొక్క రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన ఉండా లన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ వరుగు భాస్కరరెడ్డి మాట్లాడుతూ స్త్రీలపై అత్యాచారాలు అరికట్ట డానికి మహిళలకు చట్టాలపై అవగాహన ఒక్కటే చాలదని, యువకుల తల్లిదండ్రులు వారికి సరియైన నైతిక ప్రవర్తనను తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎస్ఆర్‌కె గవర్న మెంట్ ఆర్ట్స్ కళాశాల వుమెన్స్ సెల్ కోఆర్డినేటర్, జువాలజీ ప్రొఫెసర్ డా.పి.మాధవీలత మాట్లాడుతూ స్త్రీ జాతి అభ్యుదయమే జాతీయ అభ్యుదయమని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

డా.శరత్‌సింగ్ 'పరిశోధనా రంగంలో మహి ళలు అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డా.కె.శ్రీలత, శ్రీదేవి, పి.వీర బాబు, యడ్ల కుటుంబరావు, డా.టి.వెంకటస్వామి, డా.జి.వి.సుధ ాకర్, లక్ష్మి నారాయణస్వామి, జిజిహెచ్ కె.ఎస్.ప్రభాకర్, డాచంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు బియ్యం కార్డులు పంపిణీ



పరవాడ : మండల కేంద్ర మైన పరవాడలో శుక్రవారము రైస్ కార్డులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కరామునాయుడు, వైసీపీ మండలపార్టీ ప్రెసిడెంట్ సిర పురపు అప్పలనాయుడు హజరై వాళ్ళుచేతులు మీదగా అర్హూలుకు బియ్యం కార్డు లను అందజేశారు. అనంతరము అతిథిలు మాట్లడుతూ పేదప్రజల సంరక్షణే ముఖ్యమంత్రి జగన్ అన్న అశయం అనీ తెలిపారు. ఇప్పటివరకు సుమారు పదకుండు వందలనలభై ఒక బియ్యంకార్డులు అందుబాటులోకి వచ్చాయనీ ఇవిఅన్ని ప్రజలుఅందజేస్తామని, మిగతావి తోందరలో పంపిణీ చేస్తామని గ్రామ విఅర్వో బుజంగిరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అచ్యుతరావు, పోతల అప్పలనాయుడు, సిరపురపు అయ్యబాబు, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ వాలెంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక మహిళ సమన్వయ కమిటీ (సిఐటియు) ఆధ్వర్యంలో జైల్ భరో

### - ఆర్‌డివో కార్యాలయం ముట్టడి - రాస్తారోకో, అరెస్ట్‌లు




పెద్దాపురం : మహిళలు ఆకాశంలో సగం మా సమాన హక్కులు మాకు కావాలి అంటూ శ్రామిక మహిళ సమన్వయ కమిటీ( సిఐటియు) అఖిల భారత కమిటీ పిలుపు మేరకు ఆర్.డి.వో కార్యాలయం ముట్టడించి, రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో అనంతరం పోలీసులు మహిళలను అరెస్టు చేసారు. ఉదయం నుండే శ్రామిక మహిళలు పెద్దాపురం డివిజన్ లోని మండలాల నుండి ఆర్.డి.వో కార్యాలయంకు చేరుకొని కార్యాలయాన్ని దిగ్బందించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎ.పి.అంగన్ వాడీ వర్కర్స్ %డ% హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. చంద్రావతి అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎమ్. వీరలక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో నేటికి మహిళలు చిన్నచూపు చూడబడుతున్నారని అన్నారు. మహిళల పనిని గుర్తించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. బాలింతలు, పసిపిల్లల మరణాలు అరికట్టడంలో చాలా వెనుక బడిపోయామని అన్నారు. సీఎఎ, ఎన్.ఆర్.సి., ఎన్.పి.ఆర్ లను వ్యతిరేకించాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన మన పైన ఉందని అన్నారు. శ్రామిక మహిళలకు ఉద్యోగ భద్రత, గౌరవం కల్పించాలి డిమాండ్ చేసారు. కనీస, సమాన వేతనాలు ఇవ్వాలని, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని కోరారు. మహిళలు, పిల్లల పై దాడులు, హింస ఆపాలని, నేరస్తులను కఠినంగా శిక్షించాలని వీటి కోసం కఠినమైన చట్టాలు చేయాలని డిమాండ్ చేసారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి, బడ్జెట్ లో మహిళా సంక్షేమానికి నిధులు పెంచాలని అన్నారు. ఐద్వా మండల కార్యదర్శి కూనిరెడ్డి అరుణ, సిఐటియు నాయకులు డి.క్రాంతి కుమార్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు సంఘీభావం తెలిపారు. పెద్దాపురం ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు సావిత్రి, దాడి బేబి, శంకవరం ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు కె.బుల్లమ్మ, సునీత, రంగంపేట ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు మార్త, రాజేశ్వరి, సామర్లకోట ప్రాజెక్ట్ నాయకురాలు నాగమణి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు లోవకుమారి, ఎన్. ఈస్వరి, మిడ్డే మిల్స్ వర్కర్స్ యూని యన్ నాయకులు సుబ్బలక్ష్మి, అమ్మాజీ, కంటింజెన్సీ వర్కర్స్ యూని యన్ నాయకులు బర్ల నాగమణి సిఐటియు నాయకులు సిరపరపు శ్రీనివాస్, ఉమా మహేశ్వరి, బ్రహ్మమణి, జాగారపు కుమారి, సత్య, పద్మ, తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి కళాకారులు దారపురెడ్డి క ృష్ణ, ఎమ్.రాంబాబు, ఆర్.వీర్రాజు మహిళా గీతాలు ఆలపించి శ్రామిక మహిళా పోరాటానికి సంఘీభావం తెలిపారు.



## ఘనంగా హజ్రత్ క్వాజా గరీబ్ నవాజ్ నిషాని చందనోత్సవ వేడుకలు



కంచరపాలెం : జివియంసి 40వవార్డు పరిధి మర్రిపాలెం మస్జిద్ వీధి కెజిఎన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హజ్రత్ క్వాజా గరీబ్ నవాజ్ నిషాని చందనోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మధ్యాహ్నం ప్రత్యేక నమాజులు అచరించి ముస్లిం సోదరులు ఖురాన్ పఠించారు.

అనంతరం సాయంత్రం మర్రిపాలెం పరిసర ప్రాంతల్లో చందనోత్సవ ర్యాలీ నిర్వహించి రాత్రి నిషాని షరిఫ్ వద్ద ఫాతేహా నిర్వహించారు. అలాగే శనివారం సాయంత్రం మగ్రిఫ్ నమాజ్ తర్వాత దావత్ అనంతరం ప్రముఖ మౌలన (ముస్లిం మత గురువు) తక్కుర్ పఠిస్తామని అసోషియేషన్ వధూద్ ఖాన్ తెలిపారు.

వేడుకల్లో భాగంగా హజ్రత్ క్వాజా గరీబ్ నవాజ్ నిషాని వివిధ పూలతో పాటుగా విద్యుత్ కాంతులతో ప్రత్యేకంగ అలంకరించారు. కార్యక్రమంలో కే.జీ.ఎన్ యూత్ అసోషియేషన్ సభ్యులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.



వి.ఎం.ఆర్.డి.ఎ. సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ శుక్రవారం సాయంత్రం సర్క్యూట్ హౌస్‌లో పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావును మర్యాద పూర్వకంగా కలిశారు. డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఈయన బదిలీపై విశాఖపట్నం వచ్చారు.

బి. శ్రీనివాసరావు, రంపచోడవరం ఆర్డీవోగా, పి.డి., డిఆర్ డిఏ గా కూడా పనిచేశారు.

# వ్యక్తిగత శ్రద్ధ - క్రమశిక్షణతోనే కరోనా నియంత్రణ సాధ్యం

## - జివిఎంసి అదనపు కమిషనర్ తమీమ్ అన్సారియా



విశాఖపట్నం :- వ్యక్తిగత శ్రద్ధ ఉండి, క్రమశిక్షణతో దైనందిన జీవితం గడిపితే కరోనా వైరస్ వ్యక్తిదరిదాపుల్లోకి ప్రవేశించదని గావున జివిఎంసి పరిధిలోగల ప్రజలు ఆరోగ్యం విషయంలో జాగురూకత తో వ్యవహారించాలని అదనపు కమిషనర్ తమీమ్ అన్సారియా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ప్రజారోగ్య సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, జోనల్ కమిషనర్లు, అసిస్టెంటు మెడికల్ ఆఫీసర్లుతో కలసి కరోనా వైరస్ (కోవిడ్-19) ప్రబలుకుండా తీసుకొవలసిన జాగ్రత్తలు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించడానికి సమావేశం ఏర్పాటు చేశారు. జివిఎంసి ప్రజారోగ్య అధికారి కె.ఎస్.ఎల్.జి శాస్త్రి మాట్లాడుతూ, ప్రజలు ఎవరైనా జలుబు-జ్వరం-దగ్గు-వాంతులు వంటి ఫ్లూతో తీవ్రంగా బాధపడుతుంటే వెంటనే కె.జి.హెచ్‌లో గాని, చాతి వ్యాధుల ఆసుపత్రిలో గాని డాక్టరులను సంప్రదించాలని, తుమ్ములు వచ్చేప్పుడు చేతిరుమాలు అడ్డు పెట్టుకోవాలని, వేడినీరు, వేడి ఆహార పదార్ధాలను తీసుకోవాని, చేతులు తరచుగా సబ్బుతో కడుక్కోవాలని, ప్రజా సమూహంలో (గ్రూపులు) తిరగకూడదని తెలిపారు. ఈ విధంగా చేయడం వలన వైరస్ ప్రబలుకుండా ఉంటుందని, వ్యాధి తీవ్రత తగ్గుతుందని తెలిపారు.

డా.వి.సన్యాసిరావు అదనపు కమిషనరు మాట్లాడుతూ, జివిఎంసి తరపున అన్ని జోన్ల యందు ప్రజలకు అవగాహన కల్పించుటకుగాను (ఐఇసి) ఆటోల ద్వారా, కరపత్రాల ద్వారా, ప్రసారమాధ్యమాల ద్వారా కోవిడ్-19 వైరస్ నియంత్రణపై ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి ప్రచారం చేపడుతున్నామని, అందరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు ఆయా వార్డుల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేందుకు తగు చర్యలు చేపట్టాలని, ఎవరైనా వ్యాధి అనుమానిత వ్యక్తులు ఉంటే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి ఎస్ తిరుపతిరావు మాట్లాడుతూ, కోవిడ్-19(కరోనా) వైరస్ ప్రబలు తీవ్రతా దృష్ట్యా, విశాఖ విమానాశ్రయాలలోను, పోర్టుల యందు, ప్రత్యేక బృందాలని ఏర్పాటు చేసి, క్షుణ్ణంగా ప్రయాణికులను/ యాత్రికులను విదేశీ వ్యక్తులను తనిఖీ చేస్తున్నామన్నారు. విశాఖలో ప్రస్తుతం 10 అనుమానిత కేసులుగా గుర్తించి రక్త పరీక్షలకు పంపగా, 10 కేసులకు నెగిటివ్‌గా ఫలితం వచ్చిందని చెప్పారు. వివిధ శాఖల సమన్వయంతో పనిచేసి, ముఖ్యంగా జివిఎంసి పరిధిలో జోనల్ కమిషనర్లు సహకారంతో ఈ వ్యాధి గూర్చి ప్రజలకు అవగాహన కల్పించి ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉంటే, ఉన్నతాధికారులకు తెలపాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో ఈ వ్యాధిగ్రస్తుల గూర్చి 110 బెడ్స్ ప్రత్యేకంగా ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసామన్నారు. జిల్లా వైద్యాఆరోగ్యశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేసామన్నారు.

విశాఖ జిల్లా వైద్యఆరోగ్యశాఖ నోడల్ అధికారులు అయిన డా.మురళీమోహన్, డా.పార్ధసారధి మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించుటకుగాను, స్వయం సహాయక సంఘ మహిళలు, నివాసిత సంఘాల (ఆర్‌డబ్ల్యుఎలు) స్వచ్ఛందసంస్థల ప్రతినిధుల సహాయ సహకారాలు పొందాలని సూచించారు. ముఖ్యంగా 24 సంవత్సరముల నుండి 80 సంవత్సరముల మధ్య వయస్కుల వారి మాత్రమే ఈ వ్యాధిసోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.

జివిఎంసి యుఎన్‌డిపి ప్రాజెక్టు సభ్యులు మాట్లాడుతూ వివిధ స్టార్ హెూటళ్ళులో బసచేసే విదేశీ వ్యక్తులు, యాత్రికులపై కూడా కన్నేసి ఉంచాలని కోరారు.

ఈ సమావేశంలో జివిఎంసి యుఎన్‌డిపి ప్రాజెక్టు ప్రతినిధులు శ్రీనివాసరావు, ప్రొ ఉదయభాస్కర్, ప్రొ రామకృష్ణారావు, ప్రొ.బాలప్రసాద్, జిల్లా విశ్రాంత వైద్య ఆరోగ్యశాఖాధికారి రామారావు, జోనల్ కమిషనర్లు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మే 31 లోపు బి.ఎస్ -4 వాహనాలు ఆర్.టి.ఎ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలి

## రవాణా శాఖ ఉపకమిషనర్ రాజారత్నం



కంచరపాలెం : ఏప్రిల్ ఒకటి నుండి బి ఎస్ 6 వాహనాలు అందుబాటులోకి రానున్నాయని మే 31 లోపు బి.ఎస్ -4 వాహనాలు ఆర్ .టి.ఎ కార్యలయంలో రిజిస్టర్ చేసుకోవాలని రవాణా శాఖ ఉపకమిషనర్ రాజారత్నం పెర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు . సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఏప్రిల్ ఒకటో తారీకు నుండి అన్ని షో రూమ్లలో బి ఎస్ 6 కలిగిన వాహనములను మాత్రమే విక్రయించ బడతాయని మరి ఏ ఇతర వాహనములు విక్రయించరాదని సూచించారు. బి ఎస్ 4 వాహనములు ఈ నెల 31. తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు . బి ఎస్ 4 వాహనాలు తాత్కాలిక రిజిస్టేషన్ కలిగియుండి రెండవ వాహనము ఉన్న యెడల పన్నుల చెల్లింపు కొరకు గాని, మరియే ఇతర కారణముల వలన గాని లేక ప్రత్యేక నెంబర్ల కొరకు వేచి చూస్తున్న వాహనదారులు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా ఉన్న వాహన ములను మార్చి 31తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు . 31 వ తేది తర్వాత తత్కాలిక రిజిస్టేషన్ ఉండి శాశ్వత రిజిస్ట్రేషన్ కాకుండా ఉన్న వాహనముల పై ప్రత్యేక ఇన్స్పెక్టర్ల బృందాలను ఏర్పాటు చేసి బి ఎస్ 4 వాహనాలకు తత్కాలిక రిజిస్ట్రేషన్ ఉన్న కూడా వాటిని సీజు చేసి తుప్పుగా అమ్మబడునని ఈసందర్భంగా తెలియజేశారు.వాహనాలు శాశ్వత రిజిస్ట్రేషనులు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

# సాగర సంగమ స్నానములు ఆచరిస్తున్న భక్తులు



భీమునిపట్నం : భీమిలి బీచ్ లో సాగర సంగమ స్నానములు నృసింహ ద్వాదశి గోవింద ద్వాదశి పుణ్య దినము సాగర సంగమ స్నానములను విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి ప్రారంభించారు. ఈయనతో పాటు లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ప్రధానార్చకులు ఆర్.సింగరా చార్యులు వచ్చారు. అనంతరం భక్తులు స్నానములు ఆచరించారు. అనంతరం సాగర సంగమంలో స్నానం ఆచరించిన భక్తులు గోస్తనీ నది వద్ద ఏర్పాటు చేసిన శ్రీ.నృసింహా స్వామిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్. సింగరాచార్యులు మాట్లాడుతూ ఈ పుణ్య స్నానం ఆచరిస్తే జీవితం పునీతమవుతుందని అన్నారు. శుక్రవారం ద్వాదశి- నృసింహ ద్వాదశి పుణ్యకాలంగా కలిగి ఉండి 10 యోగ కాలములో 9 యోగకాలములు కలిగిన పుణ్య కాలమనీ తెలిపారు. ఉదయం 7-26నిమిషాలు నుంచి సాయంత్రం 5-30 నిమిషాలు వరకూ భీమిలి గోస్తనీ నదిలో స్నానాసు చేయడం మంచిదనీ అన్నారు. స్నానాలు చేయడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేసారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా గుడారాలు ఏర్పాటు చేసారు. అంతే కాకుండా ఈతగాళ్ళను ఏర్పాటు చేశారు. పోలీసు బందోబస్తు, వైద్యం, త్రాగునీరు తదితరవి ఏర్పాట్లు చేశారు.

స్వచ్ఛంద సంస్థలు కూడా తమవంతు సహకారాన్ని అందించారు.

# డా. లంకపల్లి బుల్లయ్య కళాశాల వార్షికోత్సవం



విశాఖపట్నం : స్థానిక డా లంకపల్లి బుల్లయ్య కళాశాల బాస్కెట్ బాల్ మైదానంలో శుక్రవారం కళాశాల వార్షికోత్సవం మరియు క్రీడా దినోత్సవం ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డా జి ఎస్ కె చక్రవర్తి అధ్యక్షత వహించిన ఈ సభలో బిసిసిఐ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎమ్.ఎస్.కె. ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అతి పెద్ద విద్యా సంస్థగా గుర్తింపు పొందిన డా.లంకపల్లి బుల్లయ్య కళాశాల లో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా కారులను తీర్చిదిద్దిన విధానం మిక్కిలి ప్రశంసనీయం అని, కళాశాల పూర్వ విద్యార్ధి ప్రస్తుతం భారత క్రికెట్ జట్టు లో ప్రాబబిలిటీ గల అంతర్జాతీయ క్రికెట్ క్రీడా కారుడుగా తాను చదువుకున్న కళాశాల లో సత్కరించబడడం ముదహవమని పలికారు. అనంతరం గౌరవ అతిథులుగా విచ్చేసిన ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడా విభాగం డైరెక్టర్ డా విజయమోహన్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు టి ఎస్ ఆర్ ప్రసాద్, ఆంధ్ర క్రికెట్ సంఘం కార్యదర్శి డి ఎస్ వర్మ, కళాశాల సాధిస్తున్న విజయాలు, ప్రగతి గురించి ప్రశంసించారు.కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా.జి మధుకుమార్ మాట్లాడుతూ కళాశాల సాధిస్తున్న విజయాలలో సహకారం అందించిన కోచ్‌లకు, వివిధ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. క్రీడా విభాగం అధ్యాపకులు డా వై. పోలిరెడ్డి గారు క్రీడా నివేదిక సమర్పించారు, అనంతరం కళాశాల పూర్వ విద్యార్థి కె.ఎస్ భరత్ ను కళాశాల పాలకవర్గం, అతిధులు, క్రీడా రంగంలో లబ్ధప్రతిష్ట పొందిన వివిధ క్రీడా కారులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు, అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి వివిధ క్రీడలు నిర్వహించి బహు మతులను అతిధుల చేతులమీదుగా బహూ కరించారు. స్కిల్ డెవలప్మెంట్ అసిస్టెంట్ డీన్ డాక్టర్ వి రాధాదేవి వ్యాఖ్యాతగా వ్యవహరించిన అలరించాయి.

# అంగన్వాడీల సెల్‌ఫోన్లు తక్షణమే మార్చాలి



కొయ్యూరు : అంగన్వాడీల సెల్‌ఫోన్లు తక్షణమే మర్చాలని, వేసవిలో ప్రభుత్వ పాఠశాలలో సమానంగా సెలవులు ఇవ్వాలని అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధం సంఘ గౌరవ అధ్యక్షులు పొట్టిక సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ప్రాజెక్టు సీనియర్ సహాయకులు సత్యవతికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులో ప్రాజెక్టులో 75 మంది మినీ వర్కర్లకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని కోరుతున్నామన్నారు. సెల్‌ఫోన్లు రిపేర్లకి సంబంధించి ఒక్కో వర్కర్‌కి రూ.1000 ఇవ్వాల్సి ఉన్నా అంగన్వాడీల బిల్లులు సమర్పించలేదని ఇవ్వకపోవడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. నాణ్యత లేని ఫోన్లతో నానా యాతన, నరకయాతన పడుతున్నారన్నారు. పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని యడల ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఆయనతో పాటు సంఘం కొయ్యూరు మండల కోకన్వీనర్ నిర్మలాదేవి, గిరిజన సమాఖ్య నాయకులు మల్ల నాగరాజు, సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నాటికి అర్హులందరికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు

## మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమినిపట్నం : భూములు ఇచ్చిన వారికి న్యాయం చేస్తాం అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి.ముత్తంశెట్టి శ్రీనివాస రావు అన్నారు.. ల్యాండు పూలింగ్ లో భాగంగా పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇచ్చే క్రమంలో స్వచ్ఛందంగా భూములిచ్చిన వారందరికీ తమ ప్రభుత్వం న్యాయం చేస్తుందని అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో విశాఖ రూరల్ మండలానికి చెందిన 90 మందికి ల్యాండ్ పూలింగ్ ఓనర్ పత్రాలు ను లబ్దిదారులకు మంత్రి అవంతి శ్రీనివాస రావు అందజేశారు.. పేదల సంతోషమే ధ్యేయంగా వారికోసమే పనిచేస్తున్న ముఖ్య మంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల కష్టాన్ని తీర్చేందుకు తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన నవరత్నాల అమలులో భాగంగా పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇచ్చే బృహత్తర కార్య క్రమానికి ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఉగాది నాటికి అర్హులందరికి ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్రకమంలో విశాఖ ఆర్.డి.ఓ పై.కిషోర్, విశాఖ రూరల్ మండల తాసిల్దార్ ఆర్.నరసింహ మూర్తి గారు, భీమిలి ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా వైరస్ వ్యాధి నిరోధక హోమియోపతి మందులు పంపిణీ




భీమునిపట్నం : స్థానిక ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ పిఠాపురం వారి ఆధ్వర్యంలో భీమిలి బీచ్ వద్ద సాగర సంగమ స్నానానికి వచ్చిన వారికి వైరస్ వ్యాధి పట్ల అవగాహన కిలిపించి హోమియోపతి మందులు పంపిణీ చేశారు. ట్రస్ట్ కన్వీనర్ డాక్టర్ ఆనంద్ కుమార్ పింగళి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటుగా వ్యాధి నిరోధక హోమియోపతి మందులు వాడటం వల్ల మనలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని దానివలన వైరస్ మన లో ప్రవేశించిన దాన్ని సులభంగా ఎదుర్కోగలమని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వాలంటీర్లు పి. మంజుల కె. సూర్యనారాయణ కె విజయలక్ష్మి భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యార్ధులకు ఐక్యరాజ్యసమితి ప్రోత్సాహకాలు

## గీతం “సంయుక్త” ఉత్సవంలో ఇఫునా కార్యదర్శి




సాగర్‌నగర్: భారత దేశంలోని విద్యాలయాలలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్న విదేశీ విద్యార్థులకు ఐక్యరాజ్యసమితి వివిధ ప్రోత్సాహకాలను అందిస్తుందని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యునైటెడ్ నేషన్స్ అసోసియేషన్ (ఇఫునా) కార్యదర్శి ఎల్. జయరాములు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అభ్యసిస్తున్న విదేశీ విద్యార్థులు బృందంగా ఏర్పడి నిర్వహిస్తున్న “సయుక్త ” ఉత్సవాన్ని శుక్రవారం ముఖ్య అతిధిగా ఆయన హాజరై ప్రారంభించారు. విదేశీ విద్యార్థులకు భారతీయ సంస్కృతిపై అవగాహన కలిగించడంతో పాటు పరిశోధనలకు, వివిధ కోర్సులు చదవటానికి ఐక్యరాజ్యసమితి సహాయ పడుతోందని ఆయన తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌లో తొలిసారిగా గీతంలో విదేశీ విద్యార్థులకు ప్రత్యేక ఉత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ మాట్లాడుతూ భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కొత్తగా ప్రారంభించిన స్టడీ ఇండియా కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గీతంను ప్రభుత్వం ఎంపిక చేయడంతో ఆఫ్ఘనిస్థాన్, నేపాల్, భూటాన్, నైజేరియా, తైవాన్, ఘన, సిరియా, ఇథియోపియా, ఉగాండ దేశాలకు చెందిన విద్యార్థులకు గీతంలో చదివే అవకాశం లభించదన్నారు. విదేశీ విద్యార్థుల కోసం గీతంలో ప్రత్యేకంగా అంతర్జాతీయ విద్యార్థి విభాగం నెలకొల్పామన్నారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ మాట్లాడుతూ ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మశీ, మేనేజ్‌మెంట్, నర్సింగ్ కోర్సులలో ప్రవేశం పొందుతున్న విదేశీ విద్యార్థులు మంచి ప్రతిభను కనబరుస్తున్నారని పేర్కొన్నారు. విదేశీ విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు గీతంలో ఉండటంతో రానున్న సంవత్సరాలలో వారి సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందన్నారు. విదేశీ విద్యార్థి విభాగం సహాయ డైరక్టర్ ఎస్ శ్రీలలిత, విదేశీ కన్వీనర్ అసుతోష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా బాలయోగి కళా ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవాలు విశేషంగా అకట్టుకున్నాయి.




# 10న సత్యదేవుని హుండీల లెక్కింపు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో ఈ నెల 4వ తేదీన జరగవలసిన శ్రీ స్వామివారి హుండీల లెక్కింపు కార్యక్రమము కొన్ని అనివార్య కారణముల వలన వాయిదా వేశారు. తిరిగి మరలా శ్రీ స్వామివారి హుండీల లెక్కింపు కార్యక్రమం ది.10-03-2020 వ తేదీన ఉదయం 7-30 ని.లకు తెరచుటకు సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్య నిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు యావ న్మంది భక్తులకు, గ్రామస్థులకు తెలియజేయుడమైనది.

## కరోనాపై సీడీని విడుదల చేసిన మంత్రి అవంతి శ్రీనివాసరావు



విశాఖపట్నం: కరోనా అంటే భయం వద్దు అవగాహనే ముద్దు అనే సీడీని సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శుక్రవారం సర్క్యూట్ హౌస్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రఖ్యాత ఇంద్రజాలికులు శ్యామ్ జాదూగర్ రూపొందించిన ఈ సీడీ మ్యాజిక్ ద్వారా పిల్లలకు, పెద్దలకు పూర్తి అవగాహన కలుగ చేస్తుందని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ర్యాలీ గ్రామానికి చెందిన శ్యామ్ జాదూగర్ ఈ సీడీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## ముగిసిన 39వ అఖిల భారత మేజర్ పోర్టు లే క్రికెట్ ఛాంపియన్ షిప్



విశాఖపట్నం: 39వ అఖిలభారత మేజర్ పోర్టు లే క్రికెట్ ఛాంపియన్షిప్ ఘనంగా ముగిసింది ముగింపు కార్యక్రమాన్ని పోర్టు క్రికెట్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పోర్టు డిప్యూటీ చైర్మన్ శ్రీ హరినాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు గెలుపొందిన చెట్లకు డిప్యూటీ చైర్మన్ బహుమతులు అందజేశారు.

ఛాంపియన్ షిప్ లో విజేతగా నిలిచిన ముంబై జట్టును డిప్యూటీ చైర్మన్ అభినందించారు రన్నరప్ గా నిలిచిన విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ జట్టు మంచి పోరాట పటిమను కనబర్చిందని ఇచ్చారు ఇరు జట్లు విజయం కోసం శ్రమించటం తో మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది అన్నారు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని డిప్యూటీ చైర్మన్ అన్నారు ఈ సందర్భంగా టోర్నమెంటులో ప్రతిభ కనపరిచిన ఆటగాళ్లకు మెమెంటో అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు పోర్టు క్రికెట్ స్టేడియంలో ముంబై జట్టు విశాఖపట్టణం జట్ల మధ్య ఫైనల్ పోరు ప్రారంభమైంది టాస్ గెలిచిన ముంబై జట్టు ఫీల్డింగ్ ను ఎంచుకుంది దీంతో మొదట బ్యాటింగ్కు దిగిన విశాఖపట్టణం జట్టు 19 ఓవర్లలో 131 పరుగులు చేసి ఇ ఆలౌట్ అయ్యింది అనంతరం 132 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై జట్టు మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది 39వ ఆలిండియా మేజర్ పోర్ట్స్ క్రికెట్ ఛాంపియన్షిప్ విజేతగా నిలిచింది గత ఏడాది కూడా ముంబై జట్టు విజేత కావడం గమనార్హం.

## వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం సాధిస్తే ఉత్తమ ఫలితాలు



అమలాపురం : వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం సాధిస్తే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగలరని సమనస ఎంజెపిఎపి బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైటియస్ రాజు అన్నారు. శుక్రవారం పాఠశాలకు చెందిన విద్యార్థులు స్థానిక బివిసి ఇంజనీరింగ్ కళాశాల క్షేత్ర పర్యటన నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ఎలక్ట్రిక్ మోటార్, ఎలక్ట్రానిక్ పరికరాలను మరియు హార్డ్వేర్, కంప్యూటర్ విభాగాలను అన్ని ఇంజనీరింగ్ బ్రాంచిల యంత్రాలను పరిశీలించి వాటి పనితీరును నిపుణులైన కాలేజీ అధ్యాపకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులకు వివిధ విభాగాలకు చెందిన యంత్ర పరికరాలను మరియు వాటి పనితీరును బివిసి సిబ్బంది విద్యార్థులకు విపులంగా వివరించారు. బివిసి కళాశాల ప్రిన్సిపాల్ డి.ఎస్.వి. ప్రసాద్, ఇన్చార్జి చలమయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎటిపి ఎన్. ప్రతాప్ కుమార్, ఒకేషనల్ ట్రయినర్ నల్లా లక్ష్మీ నాగ దేవి, పి. త్రినాథ్ రెడ్డి, సూదా మాచర జానకేశ్వేరరావు, వార్డెన్ వి. లక్ష్మీనారాయణ, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ వేర్ హౌస్ కార్పోరేషన్ డి.ఇ. కందుల తవిటిరాజు ఇంట్లో ఏసీబీ సోదాలు





గాజువాక: ఆదాయానికి మించిన ఆస్తులున్నట్లు ఆరోపణలతో ఏపీ స్టేట్ వేర్ హౌస్ కార్పోరేషన్ డిప్యూటి ఎడ్జిక్యూటివ్ ఇంజనీర్ కందుల తవిటిరాజు ఇంట్లో ఏసీబీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. శ్రీకాకుళం ఏసీపీ రమణమూర్తి ఆద్వర్యంలో గాజువాకలోని తవిటిరాజు నివాసంతోపాటు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. గాజువాకలోని శ్రామికనగర్, శ్రీకాకుళం జిల్లా రాజాం, విజయనగరంలోని రామభద్రాపురం కొట్టకిలో తనిఖీలు చేపట్టారు. సోదాలు చేపట్టిన ఏసీబీ అధికారులు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ సంధర్బంగా ఏసీబీ అధికారి రమణమూర్తి మాట్లాడుతూ ఈ సోదాలలో సుమారు ఒక కోటి 33లక్షల రుపాయలను అక్రమ ఆర్జనగా గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నంలో పనిచేస్తున్న తవిటిరాజు, శ్రీకాకుళం, విజయనగరంలో పనిచేస్తున్న కాలంలో అక్రమార్జనకు పాల్పడినట్లు ఫిర్యాదులు రావడంతో ఈ సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. తవిటిరాజు ఇంట్లోనే కాకుండా తన బంధువుల ఇంట్లో కూడా సోదాలను నిర్వహించినట్లు తెలిపారు. ఇంకా సోదాలు జరుగుతున్నాయని తెలిపారు. పూర్తి వివరాలు తెలియజేస్తామని తెలిపారు.



విశాఖపట్నంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ గా బాధ్యతలు స్వీకరించిన మునుస్వామి శుక్రవారం పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



శుక్రవారం గోపాలపట్నం మార్కెటింగ్ కార్యాలయం లో నిర్వహించిన విశాఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజన సర్వీసుల శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు, వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ రావు, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, ఏడి మార్కెటింగ్ శాఖ ఇతర అధికారులు.

## నాభర్తను అక్రమంగా అరెస్టు చేశారు

### మహాసేన రాజేష్ భార్య హారిక



కాకినాడ: న్యాయం కోసం పోరాటం చేస్తున్న తన భర్త సరిపెల్ల రాజేష్ను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని సరిపెల్ల హారిక ఆవేదన వ్యక్తం చేసారు.శుక్రవారం ఆమె తన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ తన భర్త అయిన మహాసేన దళిత హక్కుల పరిరక్షణ సమితి అంతర్జాతీయ అధ్యక్షులు రాజేష్ దళిత భూముల పరి రక్షణ ఎస్సీ, ఎస్టీ నిధులు మళ్లింపు, సిఏఏ ,ఎన్ఆర్సి, చట్టాలపై పోరాటం చేసినందుకు తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయడం జరిగిందని ఆరోపించారు.రాజేష్ అక్రమ అరెస్టును ఎత్తివేసి విడుదల చేయాలన్నారు.లేకుంటే జిల్లా కలెక్టర్,ఎస్పీ,రాష్ట్ర ఉన్నాతాధికారులకు పిర్యాదు చేసి న్యాయపోరాటం చేస్తానని హరిక అన్నారు.

## గోపాల్ క్లినిక్ను ప్రారంభించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు అశోక్కుమార్



అమలాపురం: స్థానిక ఎర్రవంతెన వద్దగల నూతనంగా ఏర్పాటుచేసిన గోపాల్ క్లినిక్ భవనాన్ని అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు అశోక్ కుమార్ రాజ్ శుక్రవారం ప్రారంభించారని డా.విశ్వాస్ తెలిపారు. ఈ సందర్భంగా అశోక్కుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల విషయంలో సమానత్వం పాటించాలని, ఎవరూ వివక్షతకు గురికూడదన్నారు. హెల్త్ , ఎడ్యుకేషన్ కల్పించాలని, మహిళలకు పూర్తి రక్షణ కల్పించాలని, అవినీతిని నిర్మూలించాలని ఆయన కోరారు. అలాగే దక్షిణ భారత దేశ మానవ హక్కుల అధ్యక్షులు డా.మృత్యుంజయుడు మాట్లాడుతూ దేశంలో మానవ హక్కులకు భంగం కలిగితే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి పథకంపై మార్చి 31లోపు సంప్రదిస్తే స్వయం ఉపాధి క్రింద వారికి తర్ఫీదు ఇచ్చి కోటి రూపాయలకు వరకు రుణాలు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రాయుడు వెంకటరమణ, జిల్లా ప్రెసిడెంట్ డా. అపూర్వ విశ్వాస్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## దిశ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎఎస్పి అజితా వేజెండ్ల



అనకాపల్లి: స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు కానున్న దిశా పోలీస్ స్టేషన్ ఏర్పాట్ల పనులను శుక్రవారం ఎఎస్పి అజితా వేజెండట్ల పరిశీలించారు. అందులో భాగంగా స్టేషన్లో దిశా చట్టానికి సంభందించిన సమాచారంతో కూడిన నోటీస్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే స్టేషన్లో ఏర్పాటు చేస్తున్న పచ్చదనం పనుల పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దిశా యాప్ ద్వారా ఫిర్యాదు అందిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే బాధితురాలి వద్ద పోలీసులు చేరుకునేలా ప్రణాళికలు రూపొందిస్తు న్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే ఫిర్యాదు అందిన నిమిషాల్లోనే బాధితుల వద్దకు పోలీసులు చేరుకోవడం జరుగుతుందన్నారు. సత్వర న్యాయం, మహిళలకు సమగ్ర భద్రత కల్పించడమే దిశ చట్ట లక్ష్యమని ఆమె తెలిపారు. అన్ని హంగులతో దిశా స్టేషన్కు రూపొందిస్తున్నామని త్వరలో దిశా స్టేషన్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. అలాగే కొన్ని కొన్ని లోపాలను సరిదిద్దాలని సిఐ భాస్కరరావు సూచించినట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట పట్టణ సిఐ భాస్కరరావు, ట్రాఫిక్ సిఐ బాబ్జీరావు, ఎస్ఐలు రామకృష్ణ, డి. రాము స్వీటీ తదితరులు ఉన్నారు.

## మహిళలకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి జగన్-మంత్రి విశ్వరూప్



అమలాపురం: రాష్ట్రంలోని అన్ని రంగాల్లోనూ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి 50శాతం రిజర్వేషన్ మహిళలకు కల్పించడం ద్వారా మహిళలకు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. శుక్రవారం అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార ఉత్సవం సందర్భంగా అమలాపురం క్షత్రియ కళ్యాణ మండపంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొక్కా ఆదినారాయణ, వైస్ ఛైర్మన్ తుట్టెపు బాబిలతో పాటు కమిటీ సభ్యులు అందరిచేత మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయం నుండి మంత్రి, ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులతో తీన్మార్, భారీ బాణా సంచా కాల్పులతో ఊరేగింపు క్షత్రియ కళ్యాణ మండపానికి చేరుకున్నారు. ఈ స ందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మంట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి మంచి విజన్ ఉన్న నాయకుడని రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బిసి మైనార్టీ వర్గాలలోని మహిళలు అందరికీ అధికార ఫలాలు అందాలనే ధ్యేయంతో 50శాతం రిజర్వేషన్ అన్ని కమిటీలలోను ఏర్పాటు చేశారని మంత్రి అన్నారు. రైతు ప్రయోజనాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో రైతు పండించిన పంటకు ధర పడిపోతే అధికారులచే కొనుగోలుచేయిస్తుందని, ఇందుకు గాను మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటుచేశారని మంత్రి అన్నారు. మార్కెట్ ఛైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన బొక్కా ఆదినారాయణ రైతు ప్రయోజనాలను దృష్టిలోవుంచుకుని , వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఉగాదికి 25లక్షల ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయనున్నారని మంత్రి తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీ లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే విజయాన్ని చేకూర్చుతాయని , వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని ఆయన సూచించారు. అమలాపురం పార్లమెంటు ఇన్ఛార్జి తోట త్రిమూర్తులు మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల చేత షెహబాష్ అనిపించుకోవడం నాయకుని లక్షణమని, అటువంటి నాయకుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలాపురం పార్లమెంటు పరిధిలోని అన్ని సెగ్మెంట్లలోనూ విజయం సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, కుడుపూడి సూర్యనారాయణ, పికె రావు,చెల్లుబోయిన శ్రీనివాసరావు, బొంతు గోవిందుశెట్టి కుడుపూడి బాబు, మట్టపర్తి నాగేంద్ర, ఒంటెద్దు వెంకన్నాయుడు, బద్రి బాబ్జి, మిండగుదిటి మోహన్, ఉండ్రు వెంకటేశ్వరరావు, దొమ్మేటి రాము, ఐవి సత్యనారాయణ, సరెళ్ళ రామకృష్ణ,దంగేటి రాంబాబు, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అనకాపల్లిలో కీచక టీచర్పై కేసు నమోదు

అనకాపల్లి: విద్యాబుద్ధులు బోధించే టీచర్లే పెడదోవ పడుతున్నారు. క్రమశిక్షణ నేర్పించాల్సిన ఉపాధ్యాయులే అడ్డదిడ్డంగా వ్యవహరిస్తున్నారు. మంచీచెడు వ్యత్యాసాలు తెలిసిన వాళ్లే తప్పుదారి పడుతున్నారు. విద్యార్థులను నిరంతరం పర్యవేక్షిం చాల్సిన వారి దగ్గరే పిల్లలకు కనీస రక్షణ కరువైన దుస్థితి ఏర్పడుతోంది. విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తూ ఉపాధ్యాయ వృత్తికే మాయని మచ్చ తెస్తున్న టీచర్ల ఉదంతం రోజుకొకటి వెలుగు చూడడం కలకలంరేపుతోంది. తాజాగా అనకాపల్లి లో మరో కీచక టీచర్ బయట పడ్డాడు. ఆ ఉపాధ్యాయుడిపై పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. పట్టణ సిఐ ఎల్ భాస్కరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.స్థానిక శారదానగర్ ముత్రాసు కాలనీలో నివాసముం టున్న గుమ్మా కృష్ణమూర్తి కశింకోట మండలం బయ్యవరం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యా యుడుగా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి స్థానిక నర్సింగరావుపేటలో నివాసముంటున్న బాలిక షాపులో చాక్లెట్లు కొనుగోలు చేసి వస్తుండగా ద్విచక్ర వాహనం పై వచ్చిన నిందితుడు కృష్ణమూర్తి బాలికను ఆపి అసభ్యంగా ప్రవర్తించాడు.భయాందోళనకు గురైన బాలిక అక్కడే ఉన్న తన ఇంటికి వెళ్లి తల్లితండ్రులకు విషయం చెప్పడంతో వారు చేరుకునేలోపు అక్కడ నుండి పరారయ్యాడు.

అయితే రెండు నెలలుగా విద్యార్థుల పట్ల కృష్ణమూర్తి ఇదే విధంగా వ్యవహరిస్తున్నాడని బాలిక వివరించడంతో వారి స్నేహితులను విచారించిన తల్లితండ్రులు జరిగిన వాస్తవ ఘటనగా దృవీకరణ చేసుకొని పట్టణ పోలిస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు.దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ భాస్కరరావు తెలిపారు.

## పారిశుద్ధ్యానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### - నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య

శ్రీకాకుళం: నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాలని, ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమీషనర్ పల్లి నల్లనయ్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కమీషనర్ గా పదవీ బాధ్యతలను చేపట్టిన తరువాత తొలిసారిగా ప్రజా ఆరోగ్య విభాగం, పారిశుద్ధ్య విభాగం అధికారులు, పర్యావరణ కార్యదర్శులు, సంబంధిత సిబ్బందితో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య విభాగానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఇందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుండి పొడి చెత్త, తడి చెత్తను శతశాతం సేకరించాలని చెప్పారు. సేకరించిన చెత్తను వర్మికంపోస్టు క్రింద వినియోగించుకునేలా నగర పౌరులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ వార్డులోని మురుగునీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, అవసరమైతే పూడికలు తొలగించాలని సూచించారు. అలాగే రాత్రి వేళల్లో చేపట్టే పారిశుద్ధ్య వివరాలను తమకు సమర్పించాలని అన్నారు. పారిశుద్ధ్యంనకు వినియోగించే వాహనం తిరిగే సమయం, రూట్ మ్యాప్ వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ప్రతీ వార్డులో ఎఫ్.ఆర్.ఎస్ మరియు ఆర్.టి.ఎం.ఎస్ పూర్తిస్థాయిలో జరగాలన్నారు. వార్డులలో కరోనా వైరస్ కు సంబంధించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ప్రజా ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వార్డులలో ఖాళీ స్థలముల యజమానులను గుర్తించి రెవిన్యూ మరియు పట్టణ ప్రణాళిక సిబ్బందితో కలిసి స్థలమును సంబంధిత యజమానులు పరిశుభ్రంగా ఉంచేటట్లు చూడాలని చెప్పారు. వార్డు శానిటేషన్ మరియు ఎన్విరాన్ మెంటల్ సెక్రటరీలు వారు చేపట్టే దినచర్య వివరాలను తమకు సమర్పించాలని ఆదేశించారు. నగర పరిధిలో అనవసరమైన బ్యానర్లు, ఫ్లెక్సీలు ఉంటే వాటిని తక్షణమే తొలగించాలని అన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేదించాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ప్రజా ఆరోగ్య విభాగం, పారిశుద్ధ్య విభాగం అధికారులు, పర్యావరణ కార్యదర్శులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కాకినాడ : మహిళల పట్ల చులకనభావంతో ప్రవర్తించే ఏ వ్యక్తికైనా, మహిళలపై అత్యాచార నేరాలకు పాల్పడే ఎటువంటి నేరగాళ్ళకైనా కఠిన శిక్ష తప్పదని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దిశ చట్టాన్ని తీసుకువచ్చినప్పటికీ, పూర్తిగా రూపకల్పన కాకపోవడంతో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు.అయినప్పటికీ, దిశ చట్టం ప్రకారం 15 రోజుల్లో నేరస్థులపై

## కఠిన శిక్ష తప్పదు

**- జీజీహెచ్లో బాధితురాలిని పరామర్శించిన మహిళా కమిషన్**

చార్జ్షీట్, 21 రోజుల్లో పూర్తి విచారణ అనంతరం కఠినమైన శిక్ష విధించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని వెల్లడించారు. శుక్రవారం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మండపేట అత్యాచార బాధితురాలైన యువతిని ఆమె ఐసిడిఎస్ పిడి, ఇతర సభ్యులతో పరామర్శించారు.

# ప్రదోషవేళ తాండవమూర్తి దర్శనం శ్రేయస్కరం

- శతృభయం, మృత్యు భయం నాస్తి
- సర్వ కాల సర్వావస్థల యందు దిగ్విజయం కలుగుతుంది
- 100 సంవత్సరాల తర్వాత వచ్చిన మహా పర్వదినం
- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పీఠంలో యజ్ఞయాగాదులు
- సాగర సంగమ నదీ జలాలతో పుణ్య స్నానాల ఆచరణ
- శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి
- విశాఖ శ్రీ శారదాపీఠంలో గోవింద ద్వాదశి పర్వదిన మహోత్సవం



పెందుర్తి: గోవింద ద్వాదశి పర్వదినం అత్యంత పర్వదినంగా మన సనాతన ధర్మంలో చెప్పబడినది. మన భారతీయ సంస్కృతి ధర్మంలో గోవింద ద్వాదశి విశేషమైన ప్రాధాన్యత కలిగి ఉంది. గోవింద ద్వాదశి ఎన్నో పుణ్య ఫలాలను అందిస్తుందని ఇతిహాసలు చెప్పబడాయి. గోవింద ద్వాదశి ఏవిధంగా తెలుసుకోవాలి అంటే.. ఫాల్గుణ మాసం, శుక్లపక్షం, ద్వాదశి, సోమ వారము, శోభనయోగం, భవకరణము, కుంభ రాశిలో రవి ఉండటం, మకర రాశిలో రవి ఉండ టము వీటిని యోగాలుగా భావించాలి. ఈ సంవత్సము వంద సంవత్సరాల తరువాత ఇంత గొప్ప పర్వదినాన విశాఖ శ్రీ శారదాపీఠంలో యజ్ఞయాగాదులతో పాటు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, దేశం సుభిక్షంగా ఉండాలన్న సద్దుదేశంతో తమిళనాడు బృహదీశ్వరాలయంలో పరమేశ్వరుడి స్వరూపమైన తాండవ మూర్తి అయిన ప్రదోష తాండవమూర్తి ఏకశిలా విగ్రహానికి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానదేంద్ర సరస్వతీ స్వామీజీ ప్రతిష్టించటం జరిగింది. శుక్రవారం విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానదేంద్ర సరస్వతీ స్వామీ ప్రాతఃకాలానే భీమిలి గోస్తనీ నదీ, సాగర సంగమం యొక్క పుణ్యస్నానం ఆచరించి అక్కడి నుండి తీసుకు వచ్చిన సంగమం యొక్క జలాలను పీఠానికి తీసుకువచ్చి వాటికి విశేష ఆరాధన, మంత్రాల ద్వారా వాటిని శుద్ధిచేసి పీఠంలోగల సకల దేవతా మూర్తులను సంప్రోక్షణ చేసిన అనంతరం పీఠాధిపతులు సముద్ర స్నానానికి రాలేకపోవటం వలన స్వామివారికి ఉత్తరాధికారి ఆ నీటితో జలాభిషేకం నిర్వహించారు. శుక్రవారం పీఠంలో విగ్రహావిష్కరణకు పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, వి.ఎమ్. ఆర్.డి.ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్, జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్, సింహాచల దేవస్థానం ట్రస్టీలు వారణాసి దినేష్, సూరిశెట్టి సూరిబాబు, పీఠం ట్రస్టీలు చాగంటి ప్రకాశ్ రావు, రొబ్బి శ్రీనివాస్, సీతా డైరెక్టర్ ద్రోణం రాజు రామచంద్ర, అర్చక ట్రైనింగ్ డైరెక్టర్ కృష్ణశర్మ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు అనుగ్రహ భాషణం చేస్తూ సాధారణంగా దేవాలయాల్లో పూజలందుకునే స్వామివారి విగ్రహాలన్నీ తూర్పు ముఖంగా ఉండటం ఆనవాయితీ. కానీ విశాఖ శారదా పీఠంలో శుక్రవారం ఆవిష్కరించిన తాండవ మూర్తి విగ్రహం మాత్రం దక్షిణ ముఖంగా ఉండటం విశేషం. దక్షిణ ముఖంగా ఉండటానికి కూడా ఆగమ పరమైన కారణాలు ఉన్నాయి. భూత గణాలతో పాటు యముడ్ని దక్షిణ ముఖంగా చూస్తున్న ఈ తాండవ మూర్తిని ప్రదోష వేళలో దర్శించుకున్న వారందరికీ శతృభయం, మృత్యు భయం తొలగిపోయి.. అరిష్టముల నుంచి బయట పడతారని శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి భక్తులకు అనుగ్రహించారు. సర్వ కార్యాలలో దిగ్విజయం, ప్రార్థించడానికి శారదా పీఠంలో తాండవ మూర్తి దర్శనం చేసుకోవడం శ్రేయస్కరమని శ్రీచరణులు సూచించారు. ఈ సందర్భంగా గోవింద ద్వాదశి పర్వదినాన సముద్ర నదీజలాల తో పాటు గంగా నది నుంచి తెచ్చిన నీటిని సమ్మిళితం చేసి వాటిని సందర్శకులపై చల్లి వారిని శ్రీ స్వామివారు పావనం చేశారు.



**గోవింద ద్వాదశి ఏవిధంగా తెలుసుకోవాలి అంటే..**

**ఫాల్గుణ మాసం, శుక్లపక్షం, ద్వాదశి, సోమవారము, శోభనయోగం, భవకరణము, కుంభరాశిలో రవి ఉండటం, మకర రాశిలో రవి ఉండటం వీటిని యోగాలుగా భావించాలి. ఈ సంవత్సము వంద సంవత్సరాల తరువాత వచ్చే గొప్ప పర్వదినం.**



### తాగు నీటి కొరత తీర్చేందుకు
## తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

- ప్రశ్నించిన విశాఖ ఎంపీ ఎంవీవీసత్యనారాయణ
- బదులిచ్చిన కేంద్ర జల శక్తి మంత్రి రతన్ లాల్ కటారియా



న్యూఢిల్లీ: నీతి ఆయోగ్ సిఫార్స్ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్సెనిక్, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక నిధులు కేటాయించినట్టు లాల్ కటారియా లిఖిత పూర్వక జవాబు ఇచ్చారు. ఈ మేరకు ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. ఈ సందర్భంగా ఎంవీవీ పలు విషయాలను ప్రస్తావిస్తూ ఏపీ (రూరల్ మరియు అర్బన్)లో మంచి నీటి కొరతను తీర్చేందుకు గాను ఆర్సెనిక్ ,ఫ్లోరైడ్ ప్రాంతాల్లో పైప్ వాటర్ సప్లయ్ స్కీమ్, కమ్యూనిటి వాటర్ ప్యూరిఫికేషన్ వంటి సదుపాయాల ఏర్పాటుపై ప్రశ్నించారు. ఈ క్రమంలో బదులిస్తూ ఫిబ్రవరి 27, 2020 నాటికి సగటున 77.31 శాతం ప్రజలకు ఒక్కొక్కరికి 40 లీటర్ల చొప్పున శుద్ధి చేయబడ్డ మంచి నీటిని పొందుతున్నారని పేర్కొన్నారు. 2024 నాటికి ఆర్థిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుని జల జీవన్ మిషన్ కింద ఫంక్షనల్ హౌస్ హోల్డ్ ట్యాప్ కనెక్షన్ కింద అదనంగా మరో 15 లీటర్లు సగటు వ్యక్తికి అందజేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సంబంధిత నీటి అవసరాల నిమిత్తం 2019-20 సంవత్సరానికి గాను రూ.372.64 కోట్లు కేటాయించామన్నారు. ఫ్లోరైడ్, ఆర్సెనిక్ ప్రభావిత ప్రాంతాలలో పెరుగుతున్న మంచి నీటి అవసరాల దృష్ట్యా నేషనల్ వాటర్ క్వాలిటి సబ్ మిషన్ కింద రూ.25.64 కోట్లు, నీతి ఆయోగ్ రిపోర్ట్ ఆధారంగా మరో రూ.21.26 కోట్లు కేటాయించినట్టు లిఖిత పూర్వకంగా బదులిచ్చారు.

## స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

### కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎన్. రమేష్ కుమార్

విశాఖ సిటీః రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎన్. రమేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన సాధారణ ఎన్నికల సందర్భంగా పాటించిన నియమ నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కూడా పాటించనున్నట్లు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను కూడా స్థానిక సంస్థల ఎన్నికల విధులలో ఉపయోగించుకో వచ్చునని తెలిపారు. అయితే ప్రధానమైన బాధ్యతలు కాకుండా ఇతరమైన వాటికి వినియోగించుకోవాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సమస్యాత్మక ప్రాంతాలలో జిల్లా కలెక్టర్లు, ఎస్ పి లు సమన్వయం చేసుకొని శాంతిభద్రతలను పరిరక్షించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి నీలం సహాని మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టంలో వచ్చిన మార్పులను పరిగణన లోనికి తీసుకొని జిల్లా యంత్రాంగం ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు.



పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది మాట్లాడుతూ పౌరులు ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు మొబైల్ యాప్ ను అందుబాటులోకి తెస్తున్నట్టు తెలిపారు. పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ అదనంగా 8500 బ్యాలెట్ బాక్సులు కావాలని తెలిపారు. రిటర్నింగ్ అధికారుల నియామకం జరిగిందని, వారికి శిక్షణను ఇస్తున్నామని తెలిపారు. ఆదర్శ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికలలో వెబ్ కాస్టింగ్ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ తమీమ్ అన్సారి, డి సి పి రంగారెడ్డి, జిల్లా పరిషత్ సి ఈ ఓ నాగార్జునసాగర్, జిల్లా పంచాయతీ అధికారి గోవిందరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ జెడ్పీ రిజర్వేషన్లు ఖరారు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలక ఘట్టం పూర్తయింది. రాష్ట్రంలోని అన్ని జిల్లా పరిషత్ చైర్మన్ల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 సెక్షన్ 181, సబ్ సెక్షన్ 2 ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేస్తూ శుక్రవారం ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. మొత్తం 13 జిల్లాలకు గాను మహిళలకు ఏడు స్థానాలు (రెండు బీసీ) రిజర్వు కాగా, నాలుగు స్థానాలు జనరల్, ఎస్సీలకు రెండు, ఎస్టీలకు ఒక స్థానం చొప్పున రిజర్వు చేయబడ్డాయి.

***జిల్లాల వారిగా రిజర్వేషన్లు...***

1 ) అనంతపురం : బీసీ మహిళ
2) చిత్తూరు : జనరల్
3) తూర్పుగోదావరి : ఎస్సీ
4) గుంటూరు : ఎస్సీ మహిళ
5) క ృష్ణా : జనరల్ మహిళ
6) కర్నూలు : జనరల్
7) ప్రకాశం : జనరల్ మహిళ
8) నెల్లూరు : జనరల్ మహిళ
9) శ్రీకాకుళం : బీసీ మహిళ
10) విశాఖపట్నం : ఎస్టీ మహిళ
11) విజయనగరం : జనరల్
12: పశ్చిమ గోదావరి : బీసీ
13) కడప : జనరల్

## విశాఖ మార్కెట్ కమిటీలో ఉత్తర నియోజకవర్గం వారికి చోటు



విశాఖ సిటీః విశాఖ మార్కెట్ కమిటీలో ఉత్తర నియోజకవర్గం వారు ముగ్గురికి చోటు దక్కింది. వీరిలో బూస రామలక్ష్మి వైస్ చైర్మన్‌గా విత్తనాలు శివ మరియు లావణ్యలు మెంబర్స్‌గా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఈ పదవి రావటానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజుకి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావుకి వారు ముగ్గురు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు మరియు మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, పార్లమెంట్ నాయకులు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ పోర్టుకి చైనా షిప్

### సిబ్బందికి వైద్య పరీక్షలు



విశాఖపట్నం: 'ఫార్చ్యూన్ హీరో' అనే చైనా ఫిష్ షిప్ శుక్రవారం విశాఖ పోర్టుకు చేరుకుంది.

మొత్తం 22 మంది షిప్ సిబ్బందిలో 17 మంది చైనా, 5 మంది మయ్యున్మార్‌కు చెందిన వారు ఉన్నారు. కాగా రోనా వైరస్ (కోవిడ్-19) కారణంగా అధికారులు షిప్‌ను పోర్టుకు దూరంగా నిలిపివేశారు. ప్రస్తుతం వైద్యులు షిప్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లుగా అధికారుల వెల్లడించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com